Published from Kadapa

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఉన్నత విలువలే సాటి ఉద్యోగులకు నిలువెత్తు ప్రతిరూపం లోపలి పేజీలో

కడప KADAPA

సంపుటి:01 | సంచిక:184 | మంగళవారం | జూన్ 03, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.184 | Tuesday | 03 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పర్యావరణపరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు... కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకు సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలిఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళ్తున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి.

మిగతా 2లో



పర్యావరణాన్ని కాపాడుకుంటూనే స్థానికులకు న్యాయం

జి రాయితీ, డి-పట్టా భూములపై హక్కులు కాపాడే ప్రయత్నం

ఉప్పుటేరు డ్రయిన్‌కు అడ్డంకుల తొలగింపునకు తక్షణ చర్యలు

కొల్లేరులో సమస్యలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్

మంత్రులు, కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలన్న సీఎం

## ఇంకా ప్రజల వద్ద రూ.6,181 కోట్ల రూ.2వేల నోట్లు: రిజర్వ్ బ్యాంక్



న్యూఢిల్లీ: రూ.2000 నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక ప్రకటన చేసింది. రూ.2 వేల నోట్లు పూర్తిస్థాయిలో మాకు చేరలేదని చెప్పింది. ప్రజల వద్ద ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఉన్నాయని పేర్కొంది. 2023 మే 19 నాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని ప్రకటించింది. రూ. 2000 నోట్లను ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో మార్చుకోవచ్చని అవకాశం కల్పించింది ఆర్‌బీఐ. రూ.2 వేల నోట్లను 2023 మే 19 న ఆర్‌బీఐ రద్దు చేసింది.2023 అక్టోబర్ 7వ తేదీ వరకు బ్యాంకులో మార్చుకోడానికి, డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 2023 అక్టోబర్ 9 నుంచి ఆర్‌బీఐ ఇష్యూ కార్యాలయాల్లో రూ.2000 వేల నోట్లను మార్చుకోడానికి అవకాశం కల్పించింది. వీటిని వ్యక్తుల, సంస్థల పేరుతో నేరుగా ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఆ తర్వాత ఇండియాలో ఉన్న పోస్టాఫీసుల నుంచి నోట్లను ఆర్‌బీఐకి పంపించే వారి ఖాతాల్లో నగదు క్రెడిట్ అయ్యే అవకాశం కల్పించింది.

## దేశంలో 4 వేలకు చేరువలో కరోనా కేసులు




న్యూఢిల్లీ:దేశంలో యాక్టివ్ కరోనా వైరస్ కేసుల సంఖ్య 3,961కి చేరుకుంది. ఢిల్లీలో అత్యధికంగా 47 కొత్త కేసులు నమోదయ్యాయని సోమవారం ఉదయం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశవ్యాప్తంగా, 203 కొత్త కేసులు నమోదయ్యాయి. అలాగే, ఢిల్లీలో కోవిడ్-19తో మరో వ్యక్తి మరణించాడు. ఢిల్లీతో పాటు, గత 24 గంటల్లో కేరళ, తమిళనాడు, మహారాష్ట్రలలో ఒక్కొక్క కోవిడ్-19 మరణం నమోదైంది. ప్రస్తుతం అత్యంత ప్రభావిత రాష్ట్రమైన కేరళలో 1,435 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. తరువాత మహారాష్ట్రలో 506, ఢిల్లీలో 483, పశ్చిమ బెంగాల్‌లో 339, గుజరాత్‌లో 338 కేసులు నమోదయ్యాయి.

## ముంబై - నవీ ముంబై మధ్య వాటర్ టాక్సీ సేవలకు ప్రణాళిక

ముంబై - నవీ ముంబై మధ్య వాటర్ టాక్సీ సేవలు

గేట్‌వే ఆఫ్ ఇండియా నుంచి నవీ ముంబై విమానాశ్రయానికి అనుసంధానం




ప్రయాణ సమయం సుమారు 40 నిమిషాలకు తగ్గింపు

ఎలక్ట్రిక్ బోట్ల వినియోగంతో పర్యావరణ హితం

ముంబైలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడమే ప్రధాన లక్ష్యం

2

## ఈశాన్య రాష్ట్రాల్లో వరదల బీభత్సం... 34 మంది మృతి

న్యూఢిల్లీ : నైరుతిపవనాల ప్రభావంతో ఈశాన్య రాష్ట్రాల్లో గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేని భారీ వర్షాలతో వరదలు, కొండచరియలు విరిగిపడిన సంఘటనల్లో దాదాపు 34 మంది మరణించారు. వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. సిక్కింలోని ఛటేన్‌లో మిలటరీ క్యాంపుపై కొండ చరియలు విరిగిపడటంతో ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి చెందగా, ఆరుగురి జాడ గల్లంతయింది. ఆదివారం రాత్రి 7గంటల ప్రాంతంలో భారీగా వర్షాలు కురియడంతో ఈ సంఘటన జరిగిందని రక్షణశాఖ అధికారి ఒకరు సోమవారం ప్రకటించారు. తక్షణ సహాయక చర్యలు చేపట్టామని, ఇంతవరకు మూడు మృతదేహాలను వెలికి తీశామని ఆయన పేర్కొన్నారు.నలుగురికి స్వల్పగాయాలైనట్టు చెప్పారు. గల్లంతైన ఆరుగురి కోసం గాలిస్తున్నామని పేర్కొన్నారు. సిక్కింలో తీస్తానది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తోంది.

మిగతా 2లో

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు



ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర విమర్శలు

తమ ఐదేళ్ల అప్పులో 44% కూటమి ప్రభుత్వం కేవలం ఏడాదిలోనే చేసిందని ఆరోపణ

కాగ్, ఎంఓఎస్‌పీఐ గణాంకాలను ఉటంకిస్తూ

ఆర్థిక నిర్వహణ వైఫల్యాలపై ధ్వజం

ఆర్థిక లోటు, రెవెన్యూ లోటు విపరీతంగా పెరిగాయని ఆందోళన

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు తన దశాబ్దాల అనుభవం, పాలనాదక్షత గురించి గొప్పలు చెప్పుకుంటారని, కానీ ఆ అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదని విమర్శించారు. తమ ఐదేళ్ల పాలనలో చేసిన మొత్తం అప్పులో 44 శాతానికి సమానమైన రుణాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే తీసుకుందని ఆరోపించారు. ఈ ఏడాది కాలంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి గానీ, సంక్షేమ కార్యక్రమాలు గానీ చేపట్టకుండానే ఇంత భారీగా అప్పులు చేయడంపై ఆయన మండిపడ్డారు.ప్రభుత్వ ఆర్థిక నిర్వహణలో అసమర్థత కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని జగన్ పేర్కొన్నారు.

మిగతా 2లో

## ఏపీలో నియంత పాలన

రెడ్‌బుక్ పేరుతో అరాచక వ్యవస్థను సృష్టించారు

పోలీస్ యంత్రాంగాన్ని ప్రయోగిస్తున్న తీరు సమాజానికే ప్రమాదకరం

పౌరసమాజం దీనిపై తక్షణం గళం ఎత్తాలి



వైయస్‌ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి

ఆధారాలు లేకుండా ముందుగా సిద్దం చేసుకున్న స్క్రిప్ట్ ప్రకారం కేసులు

తాము లక్ష్యంగా చేసుకున్న ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేయాలన్నదే లక్ష్యం

సోషల్ మీడియా యాక్టివిస్ట్‌ల నుంచి వైయస్‌ఆర్‌సీపీ నేతలకు వరకు ఇదే విధానం

వైయస్‌ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం

2

ప్రజాభూమి


## ఈశాన్య రాష్ట్రాల్లో వరదల బీభత్సం...

మొదటిపేజీ తరువాయి

నార్త్ సిక్కిం లోని తీంగ్, చుంగ్‌తాంగ్‌లో కొండచరియలు విరిగిపడటంతో అనేక రోడ్లు మూసివేశారు. అసోం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయాల్లో జూన్ 4 వరకు ఉరుములు, మెరుపులు భారీ వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అసోం లోని పలు ప్రధాన నదులు ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుండటంతో 20 కి పైగా జిల్లాలో వరద నీటితో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. లఖింపూర్‌లో 41,000 మంది నిర్వాసితులు కాగా, అస్సాంలో మొత్తం 78,000 మంది నిర్వాసితులయ్యారు.మిజోరం, త్రిపుర, మేఘాలయల్లో కొండచరియలకు 8 మంది మృతి చెందారు. మణిపూర్ రాజధాని ఇంఫాల్ వరద నీటిలో మునిగింది. ఇంఫాల్ నదీ పరీవాహక లోతట్టు ప్రాంతాల నుంచి నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో వరద నీటికి ఒక కారు కొట్టుకుపోయింది. ఏడుగురు చనిపోయారు. మరో సంఘటనలో ఇద్దరు వరద నీటిలో మునిగిపోయారు.

# సంపాదకీయం

## అమిత్ షా ప్రకటన సరిహద్దు నివాసాల ప్రజల్లో ఉదయించిన ఆశాకిరణం



పాకిస్తాన్ ఇటీవల జరిపిన దాడులతో జమ్మూకశ్మీర్‌లో ముఖ్యంగా పూంచ్ జిల్లాలోని ఇళ్లు, దుకాణాలు, ప్రార్థనా మందిరాలు తీవ్రంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. ధ్వంసమైన ఈ నివాసాలను పునరుద్ధరించుకోడానికి కేంద్రం త్వరలో పరిహార ప్యాకేజీని ప్రకటిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించడం సరిహద్దు నివాసాల ప్రజల్లో ఆశాకిరణం ఉదయించింది. పుంచ్‌లోని బాధిత కుటుంబాలను శుక్రవారం (మే 30) ఆయన పరామర్శించారు. పాక్ ఎలాంటి దాడులు చేసినా సరిహద్దుల్లోని ప్రజలే మొదట గురవుతున్నారన్న విషయాన్ని కేంద్రమంత్రి అమిత్ షా సరిగ్గానే గుర్తించారు. సరిహద్దు వెంబడి గత పదేళ్లలో ఇప్పటిదాకా 9500కు పైగా బంకర్లు నిర్మించామని, పాక్‌తో సంఘర్షణల సమయంలో మూడు రోజులపాటు స్థానికులకు రక్షణ కల్పించడంలో ఇవి కీలకపాత్ర పోషించాయన్నారు.

సరిహద్దుల్లో నివసించే ప్రజలకు పాక్ దాడులనుంచి రక్షణ కోసం అండర్‌గ్రౌండ్ షెల్టర్లు భారీ స్థాయిలో నిర్మించడానికి కేంద్రం యోచిస్తోంది. జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ నష్టాలను అంచనా వేసే ప్రక్రియలో ఉంది. పూంచ్ జిల్లాకు జరిగిన కష్టనష్టాలపై బిజెపి నియమించిన కమిటీ హోం మంత్రిత్వశాఖకు ప్రాథమిక నివేదిక సమర్పించింది. పాక్ బాంబుల దాడికి పూంచ్‌లో 690, యురిలో 534 మొత్తం 1500 ఇళ్లు ధ్వంసం అయ్యాయని, మొత్తం 18 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక్క పూంచ్‌లోనే 14 మంది మృతి చెందారని నివేదికలో పేర్కొంది. పూంచ్, బారాముల్లా, కుప్వారా, రాజౌరీ ప్రాంతాల్లోని పట్టణాలపై పాక్ బాంబుల దాడులు జరిగాయి. పౌరుల కనీస మౌలిక సౌకర్యాలు బాగా దెబ్బతిన్నాయి. అమిత్ షా ఈ బాధిత ప్రాంతాలన్నీ పర్యటించి ప్రజలకు సంఘీభావం తెలిపారు. మృతుల కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.అంత కు ముందు లోక్‌సభ విపక్ష నాయకుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తృణ మూల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాధితు లను పరామర్శించారు. ఈ విధంగా ప్రభుత్వం నుంచి, విపక్షాల నుంచి ప్రతినిధులు వచ్చి భరోసా ఇవ్వడం తో కొంతవరకు తమకు నిబ్బరం కలిగినట్టు సరిహద్దులోని ప్రజలు భావిస్తున్నారు. అలాగే భారత్ పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణకు ఎలాంటి గడువు తేదీ లేదని భారత్ ఆర్మీ ప్రకటించడం మరింత నిబ్బరం కలిగించింది. పాక్ బాంబు దాడులకు చెల్లాచెదురైన సరిహద్దులోని ప్రజలు తమ నివాసాలకు తిరిగి క్రమంగా చేరు కొం టున్నారు. జీవితాలు సాధారణ స్థితికి వస్తున్నాయి. బాధిత కుటుం బాల డిమాండ్లను నెరవేర్చడానికి జమ్మూకశ్మీర్ ప్రభుత్వం సతమతమవుతోంది. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు రూ. 1.2 లక్షల వంతున సహాయం అందించడానికి ప్రయత్నిస్తోంది. అయితే ధ్వంసమైన తమ కాంక్రీట్, బహుళ అంతస్తుల భవనాలను తిరిగి నిర్మించుకోడానికి ఈ మొత్తం ఏమాత్రం సరిపోదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఆందోళన నెలకొన్న సమయంలో అమిత్ షా రిలీఫ్ ప్యాకేజీ విషయంలో ఇచ్చిన హామీ బాధితు లకు ఆశాకిరణంలా కనిపించింది. మొత్తం 9500 బంకర్లలో జమ్మూ డివిజన్‌లో 8000, కశ్మీర్ వ్యాలీలో 1500లను కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు నిర్మించడం గమనార్హం. అయితే ముఖ్యంగా కశ్మీర్ లోయలో చాలా తక్కువగా ఉన్న జనావాస ప్రాంతాల్లో అకస్మాత్తుగా పాక్ బాంబుల దాడి జరిగితే తక్షణం సురక్షిత స్థావరాలకు చేరుకోవడానికి వీలుగా వ్యక్తిగత బంకర్లు నిర్మించాలన్న డిమాండ్ బాగా వినిపిస్తోంది. పహల్గాంలో పాక్ వత్తాసుతో ఉగ్రవాదుల దాడి జరిగిన తరువాత ఆపరేషన్ సిందూర్‌తో భారత్ బలగాలు గట్టిగానే దాయాదికి బుద్ధి చెప్పాయి. అయితే దీంతో నిబ్బరం పనికిరాదు.

పాకిస్తాన్‌కు అన్నివిధాలా అండ దండలు అందించడానికి చైనా సంసిద్ధమవుతోంది. అయిదోతరం స్టెల్త్ ఫైటర్ జెట్లను నలభై వరకు చైనా పాకిస్తాన్‌కు అందించడానికి సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. దీనికి తోడు బంగ్లాదేశ్ కూడా చైనా సాయం కోరుతోంది. సరిహద్దుల్లో పొంచి ఉన్న ఈ ముప్పును బలంగా ఎదుర్కోవడానికి భారత్ నిరంతరం అప్రమత్తం కావలసిన సమయం ఏర్పడింది. రణవ్యూహాలే కాదు, దానికి తగిన అత్యంత ఆధునిక ఆయుధాలను సమకూర్చుకోవడంలో వెనుకబడరాదు. అత్యాధునిక యుద్ధవిమానాలు మనకు తగినంత లేనందున వాయుసేన పోరాటంపై ఆమేరకు ప్రభావం చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆయుధాల ఒప్పందాలు కుదిరి ఏళ్లు గడుస్తున్నా సమయానికి ఆయుధాలు సరఫరా కావడం లేదని సాక్షాత్తు ఎయిర్ చీఫ్ మార్షల్ (ఎసీఎం) అమర్ ప్రీత్ సింగ్ ఇటీవల కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఆందోళన వ్యక్తం చేశారంటే రక్షణ ఆయుధాల సంపత్తిలో మనం ఏ స్థితిలో ఉన్నామో ఆలోచించాల్సిందే.

# కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

డ్రైన్‌లో పూడికలు తొలగించాలి....నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచ నాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సీఎం చంద్ర బాబు ఆదేశించారు. కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... "కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీ ని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు. జూన్ 5న కోటి మొక్కల ప్లాంటేషన్ రాష్ట్రంలో పచ్చదనాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు ఈ అంశంపై సమీక్షించారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందులో కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములవ్వాలని కావాల ని, విద్యాసంస్థలు, వైద్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా ట్రీ గార్డులతో ప్లాంటేషన్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఇది గతేడాది 29 శాతం వరకు గ్రీన్ కవర్ ఉందని, ఈ ఏడాదికి 30.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంతంతో సహా రాష్ట్రంలో పచ్చదనం 2033 నాటికి 37 శాతానికి, 2047కి 50 శాతానికి చేరుకునేలా కార్యాచరణ ఉండాలన్నారు. ప్రతి ఏడాది కనీసం 1.5 శాతం మేర గ్రీన్ కవర్ పెరగాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో ఫారెస్ట్‌తో కలిపి ఎంత గ్రీన్ కవర్ ఉందో స్పష్టమైన సమాచారం శాటిలైట్ల సాయంతో సేకరించాలని, అలాగే ప్రతీ ప్లాంట్‌ను ట్యాగ్ చేయాలన్నారు. రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో ఉండాలని, మొక్కలు నాటి వదిలేయడం కాకుండా వాటిని పరిరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పచ్చదనం పెంచేందుకు అవసరమైతే సామాజిక బాధ్యత కింద కార్పొరేట్ సంస్థలు ముందుకువస్తే వారికి అవకాశం కల్పించే విధానం తీసుకురావాలని సూచించారు. అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను మియావకీ తరహాలో పచ్చదనం పెంచి, 3 ఏళ్లలో ఫలితాలు కనబడాలన్నారు.

## ముంబై - నవీ ముంబై మధ్య వాటర్ టాక్సీ సేవలకు ప్రణాళిక

మహారాష్ట్ర :ముంబై నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదా చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ఉన్న రేడియో జెట్టీ నుంచి నవీ ముంబై విమానాశ్రయానికి వాటర్ టాక్సీ సేవలను ప్రారంభించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర ఓడరేవులు, మత్స్యశాఖ మంత్రి నితేష్ రాణే తన శాఖ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల జెట్టీల నిర్మాణానికి కూడా సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.సోమవారం జరిగిన ఓ సమావేశంలో మంత్రి రాణే మాట్లాడుతూ, వాటర్ టాక్సీలను ప్రారంభించేందుకు అవసరమైన టెర్మినల్ నిర్మాణాన్ని దశలవారీగా చేపట్టాలని అన్నారు. దీనికి కావలసిన అనుమతుల కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రతిపాదనలు సమర్పించాలని కోరారు. సరకు రవాణా కోసం కూడా జెట్టీల ఏర్పాటుకు స్థలాలను ఖరారు చేయాలని అధికారులకు సూచించారు."ముంబైలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు జల రవాణా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది" అని ఆయన తెలిపారు. ఈ కొత్త వాటర్ టాక్సీ సర్వీసు ద్వారా ముంబై, నవీ ముంబై మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుందని మంత్రి వివరించారు."ఈ జల రవాణా సేవ నవీ ముంబైలోని వివిధ ప్రాంతాలను ముంబైతో కలుపుతుంది. ప్రయాణ సమయం సుమారు 40 నిమిషాలు పడుతుంది. ఈ వాటర్ టాక్సీ సర్వీసులలో ఎలక్ట్రిక్ బోట్లను ఉపయోగించడం వల్ల కాలుష్యం తగ్గి పర్యావరణానికి మేలు జరుగుతుంది. ముంబైలో ట్రాఫిక్ రద్దీ కూడా తగ్గి ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతి లభిస్తుంది" అని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి 150 రోజుల కార్యక్రమంలో భాగంగా ఓడరేవుల శాఖ మొదటి మూడు స్థానాల్లో నిలిచేందుకు కృషి చేయాలని మంత్రి రాణే ఉద్ఘాటించారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. 150 రోజుల కార్యక్రమానికి ఓడరేవుల శాఖ పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని ఆయన ఆదేశించారు. వివిధ రాష్ట్రాల్లో పోర్టుల నిర్వహణకు ఉపయోగిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేయాలని ఆయన సూచించారు."బోట్లను ట్రాక్ చేయడానికి ఒక యాప్ అభివృద్ధి చేయాలి. ఓడరేవుల అభివృద్ధి, బోట్ల నియంత్రణ కోసం శాఖ సొంతంగా ఆధునిక వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలి. ఈ దిశగా తాజా సమాచారం తెలుసుకోవడానికి అధ్యయన పర్యటనలు నిర్వహించాలి" అని మంత్రి తెలిపారు. సమగ్ర అధ్యయనం చేసి ప్రణాళిక రూపొందించాలని, పెండింగ్‌లో ఉన్న నియామకాలు, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. "రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి, గ్రీన్ పోర్టుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి" అని ఆయన అన్నారు.

## చంద్రబాబు చెప్పుకునే అనుభవం రాష్ట్రానికి ఉపయోగపడిందేమీ లేదు

మొదటిపేజీ తరువాయి

కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్), జాతీయ గణాంక కార్యాలయం (ఎంఓఎస్‌పీఐ) విడుదల చేసిన గణాంకాలే ఇందుకు నిదర్శనమని తెలిపారు. ఈ గణాంకాలు ప్రస్తుత ప్రభుత్వ అసమర్థ ఆర్థిక విధానాలను స్పష్టం చేస్తున్నాయని వ్యాఖ్యానించారు.

* స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ)లో ఆర్థిక లోటు గతంలో 4.08 శాతం ఉండగా, అది ఇప్పుడు 5.12 శాతానికి పెరిగిపోయిందని తెలిపారు.
* అదేవిధంగా, జీఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 2.65 శాతం నుంచి ఏకంగా 3.61 శాతానికి ఎగబాకిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
* కరోనా మహమ్మారి వంటి ఎలాంటి ప్రతికూల పరిస్థితులు లేనప్పటికీ, రాష్ట్ర అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 35.64 శాతానికి చేరడం ఆందోళనకరమని అన్నారు.
* 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం సమీకరించిన రుణాలలో కేవలం 23.49 శాతం మాత్రమే మూలధన వ్యయం కోసం కేటాయించారని, తమ హయాంలో ఇది 33.25 శాతంగా ఉండేదని జగన్ గుర్తుచేశారు.

చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి వెళుతోందని జగన్ ఆరోపించారు.

అభివృద్ధి, సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని, లేకపోతే రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## నేడు తెనాలిలో వైయస్ జగన్ పర్యటన

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రేపు (03.06.2025) గుంటూరు జిల్లా తెనాలిలో పర్యటించనున్నారు. ఇటీవల పోలీసుల దాడిలో గాయపడ్డ జాన్ విక్టర్ కుటుంబాన్ని వైయస్ జగన్ పరామర్శించనున్నారు.

ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి తెనాలి ఐతానగర్ చేరుకుంటారు, అక్కడ ఇటీవల పోలీసుల దాడిలో గాయపడ్డ జాన్ విక్టర్ కుటుంబాన్ని పరామర్శిస్తారు, అనంతరం మధ్యాహ్నం 12.00 గంటలకు తిరిగి తాడేపల్లి బయలుదేరుతారు.

# ఏపీలో నియంత పాలన

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు:

ఆటవిక దేశాల్లోని నియంతల పాలనలో కొనసాగే అరాచకాన్ని ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మం డి పడ్డారు. గుంటూరు జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్, పార్టీ నేత తురకా కిషోర్‌లను ఆయన పరామర్శించారు. అనంతరం జైలు బయట మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ పేరుతో అధికార దుర్వినియోగానికి పోలీస్ యంత్రాంగాన్ని వినియోగించుకోవడం అత్యంత ప్రమాదకరమనే విషయాన్ని చంద్రబాబు గ్రహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టాల ప్రకారం పనిచేయాల్సిన పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటే ఏర్పడే దారుణాలను ఇప్పటికే రాష్ట్రం అంతా చూస్తున్నారని అన్నారు. దీనిపై పౌరసమాజం కూడా గళం విప్పాలని, లేని పక్షంలో సమాజానికే రక్షణం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది ఎన్నికల ఫలితాలు ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలో హింసాకాండ ప్రారంభ మైంది. కొత్త ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించే లోగానే రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలతో టీడీపీ శ్రేణులు చెలరేగిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటి కొనసాగింపుగా పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం, అరెస్ట్‌లు చేయించ డం వంటి రాజ్యహింస ప్రారంభించారు. ముందుగా సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లపై అధికార దుర్వినియోగంకు పాల్పడు తూ పోలీసుల ద్వారా తప్పుడు కేసులు బనాయించారు. పెద్ద ఎత్తున వారిని అరెస్ట్ చేసి జైలుపాలు చేశారు. తరువాత దశలో వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దృష్టి సారించారు. అసలు ఎటువంటి తప్పు చేయకపోయినా సరే, ఒక ప్రణాళిక ప్రకారం స్క్రిప్ట్ సిద్ధం చేయడం, దానికి అనుగుణంగా అరెస్ట్‌లు, జైళ్ళకు పంపడం చేస్తున్నారు. ఇక మూడోదశలో భాగంగా సామాన్యులు, జర్నలిస్ట్‌లపై కూడా రాజ్యహింసను ప్రయోగిస్తున్నారు. ఈ మొత్త వ్యవహారానికి చట్టాలకు అనుగుణంగా పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థను, రాజకీయ ఒత్తిళ్ళతో ఇష్టారాజ్యంగా పనిచేయాలంటూ ప్రోత్సహించారు. దాని పరిణమాలే ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న స్టేట్ స్పాన్సర్డ్ టెర్రర్. ఇది ఇలాగే కొనసాగితే మొత్తం సమాజమే అశాంతి మయం అవుతుంది. రక్షించాల్సిన పోలీసులే చట్టాలను తమ చెప్పుచేతల్లోకి తీసుకుని, ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే ప్రజలకు రక్షణ లేని పరిస్థితి ఎదురవుతుంది. తక్షణం పౌరసమాజం దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది. ఈ విపరిణామాలు ప్రజాస్వామిక వ్యవస్థకే చేటు కలిగిస్తాయి. మాజీ ఎంపీ నందిగం సురేష్ మీద పన్నెండు కేసులు నమోదు చేశారు. తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, జైలుకు పంపారు. ఒకదాని తరువాత మరొకటి చొప్పున కేసులు నమోదు చేయడం, బెయిల్ పై బయటకు రాగానే పాత కేసులో అరెస్ట్ అంటూ జైలుకు పంపడం చేస్తున్నారు. పార్టీ నాయకుడు తురకా కిషోర్ మీద కూడా ఇలాగే గతంలో జరిగిన సంఘటనలను తవ్వితీసి, వాటికి బాధ్యుడుగా చూపుతూ అర్థంలేని ఘటనల్లో అరెస్ట్ చూపుతున్నా రు. ఆయన బెయిల్ తెచ్చుకునేందుకు సిద్దపడుతుండటంతో, బయటకు రాగానే మరో పీటీ వారెంట్‌తో సిద్దంగా ఉన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక స్క్రిప్ట్ ను సిద్దం చేసుకుని దాని ప్రకారం కేసులు నమోదు చేస్తున్నారు. రాజకీయ అవసరాల కోసం పోలీసులను వినియోగించుకోవడం మొదలుపెట్టడంతో మొత్తం పోలీస్ వ్యవస్థ గాడి తప్పింది. దానికి నిదర్శనమే తెనాలిలో ముగ్గురు యువకులను నడిరోడ్డుపై పట్టపగలు సీఐ స్థాయి అధికారులే లాఠీలతో హింసించడం. ఎక్కడో ఆటవిక రాజ్యం ఉన్న దేశాల్లో ఇటువంటి సంఘటనలు జరుగుతాయని తెలుసు. కానీ ప్రజాస్వామిక వ్యవస్థలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు, న్యాయస్థానాలు చేసే విచారణను, నేర నిర్ధారణను, శిక్షను కూడా తామే అమలు చేస్తున్నారు. అలాంటప్పుడు ఇక న్యాయ వ్యవస్థ ఎందుకు ఉన్నట్లు? మొత్తం రాజకీయ నాయకత్వం ఇచ్చిన దన్నుతో పోలీసులు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకుంటున్నారు. రాష్ట్ర సీఎం, ఆయన కుమారుడు స్వయంగా రెడ్‌బుక్ పాలనను సాగిస్తున్నామని బహిరంగంగా ప్రకటించి, దాని ప్రకారం పనిచేసిన వారికే రివార్డులు ఉంటాయని చెప్పడం వల్లే ఇటువంటి దారుణమైన పరిణామాలు జరుగుతున్నాయి. దీనినే కొనసాగితే సమాజంలో అరాచకం ప్రబలుతుంది. సామాన్యుడు బతకడమే కష్టమవుతుంది.

ఈ దుష్ట సంప్రదాయం చంద్రబాబును వదలదు

నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపారు. దానిపై ఇద్దరు ఎమ్మెల్సీలు, కాకాణి కుమార్తె జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వెడితే వారిపైన కూడా కేసులు పెట్టడం చూస్తుంటే, ఇక ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే అనుమానమే కలుగుతోంది. ఇటువంటి దుష్ట సంప్రదాయం తమను కూడా చుట్టుముడుతుందనే ఆలోచన చంద్రబాబుకు కలగడం లేదు. చట్టాలను పక్కకుపెట్టి, ఒక మాఫియా సైన్యాన్ని తయారు చేసుకుంటున్నారు. తాము చెప్పినట్లు వినని వారిని వీఆర్‌కు పంపడం, సస్పెండ్ చేయడం వంటివి చేస్తున్నారు. ఇటువంటి తప్పుడు కేసులపై న్యాయ పోరాటం చేస్తాం. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆరోగ్య పరిస్థితిని దారుణమైన స్థితికి తీసుకువచ్చారు. అలాగే పల్నాడు జిల్లాలో హరికృష్ణ అనే యువకుడిని అరెస్ట్ చేసి స్టేషన్‌లో పెట్టి చిత్రహింసలకు గురి చేశారు. పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి తన కుమారుడిని చూపించమంటే, అసలు మా ఆధీనంలోనే లేదని పోలీసులు జవాబు చెప్పారు. స్టేషన్ వద్ద నుంచి వెళ్ళకపోతే హరికృష్ణ కుటుంబసభ్యులపైనే కేసులు పెడతామని పోలీసులు బెదిరించారు. హరికృష్ణపై ఏకంగా హత్యాయత్నం కేసు నమోదు చేశారు. మేజిస్ట్రేట్ వద్ద తనను హింసించారని చెబితే ఆయనను ఆసుపత్రికి పంపారు. ఆ ఆసుపత్రిలోని వైద్యాధికారులను పోలీసులకు అనుకూలంగా రిపోర్ట్ ఇవ్వాలంటూ ఒత్తిళ్లు వస్తున్నాయి. హరికృష్ణ నడవలేని స్థితిలో ఉన్నారు. ఇప్పటి వరకు హరికృష్ణను కలిసేందుకు ఆయన తల్లిదండ్రులకు, కుటుంబసభ్యులకు కనీసం ములాఖత్ కూడా ఇవ్వకుండా కక్షసాధిస్తున్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిని వదిలేసి, ఎవరిమీద ఫిర్యాదు ఇచ్చారో వారితోనే ఫిర్యాదు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. పులివెందులలో వైయస్‌ఆర్‌సీపీ వారిపై ఇలాగే హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. వెన్నుపోటు దినం పేరుతో శాంతియుతంగా నిరసనలు చేపడతామంటే ఈ ప్రభుత్వం భయపడుతోంది. వాటికి అనుమతులు ఇవ్వకూడదని అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. చంద్రబాబు ఏడాది దుష్ట పాలనకు ప్రజల నుంచి వ్యక్తమయ్యే నిరసనలను అడ్డుకోలేరు.

## ఓ డబ్ల్యు జె ఏ నూతన జిల్లా కార్యవర్గం ఎంపిక



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

అవర్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాల్మీకి నాగరాజు ఆదేశాలు మేరకువిశాఖ నూతన జిల్లా కార్యవర్గం ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కాన అజయ్ కుమార్ యాదవ్ ,రాష్ట్ర కో ఆర్డినేట్ర్ డి.కనకరాజు ఆధ్వర్యంలో కార్యవరం ఎన్నుకోబడింది.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు వాల్మీకి నాగరాజు మాట్లాడుతూ మొదటి నుండి ఈ అసోసియేషన్ జర్నలిస్ట్ ల సమస్యలపై పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.రాబోయే రోజుల్లో జర్నలిస్ట్ల సంక్షేమ పథకాలు,సమస్యలు పై పోరాటం సాగిస్తూనే ఉంటుందని,దసరా పండుగ నాటికి ఓ డబ్ల్యు జె ఏసభ్యత్వ ఉన్నవారికి ఇన్సూరెన్స్ పాలసీనీ అందిస్తామని.పేర్కొన్నారు.నూతన కార్యవర్గం కి సభ్యులకు శుభాకాంక్షలు తెలిజయేశారు.ఈ సందర్భంగారాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కాన అజయ్ కుమార్యాదవ్ మాట్లాడుతూ ఓ డబ్ల్యు జే ఏ2015 లో స్థాపించబడింది.అనేక పోరాటాలు ప్రతిబే అవర్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అని అన్నారు.రాబోయే కాలంలో ఓ డబ్ల్యు జె ఏ ను మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.అంతరం రాష్ట్ర కో ఆర్డినేట్ర్ డి. కనకరాజు మాట్లాడుతూ ఓ డబ్ల్యు జే ఏ ఒకప్పుడు విశాఖ వరకు మాత్రమే ఉందని,ఇప్పుడు రాష్ట్ర యూనియన్ కి గుర్తింపు తెచ్చుకున్ననట్లు తెలిపారు. అనంతరం వ్యవస్థాపకు అధ్యక్షులు వాల్మీకి నాగరాజు నూతన కార్యవర్గం పేర్లను ప్రకటించారు.విశాఖ జిల్లా అధ్యక్షులు: దూది వెంకట్, కార్యదర్శి ధనుంజయ్, కోశ అధికారిగా జెర్రిపోతుల గోపి, ఉపాధ్యక్షులు గా కే.అర్జున రావు, గొర్లె ఈశ్వర రావు,సీపిన శరత్ బాబు,సహాయ కార్యదర్శులుగా రఘు,సురేష్,డేవిడ్, ఆర్గనేజింగ్ కార్యదర్శి బోర రాజీవ్,జిల్లా. కో ఆర్డినేట్ర్ గా సిద్ధనాథి గోపి, కార్యవర్గ సభ్యులుగా సంజీవ్,సతీష్, గోవింద్, ప్రసాద్, మౌనిక,రాజబాబు, పరమేశ్, ఎంజీఆర్, బంగారు రాజు, నరేంద్ర వర్మ యాకూబ్ లు ఎన్నికయ్యారు.

## 1న ప్రధాన మంత్రి విశాఖపట్నం వస్తే పోలీసులు భద్రత కల్పించగలరా?
### తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్
### సామాన్యులకు భద్రత ఇవ్వలేని పోలీస్ డిపార్ట్మెంట్.కలెక్టర్ దృష్టికి జాతీయ మానవ హక్కుల కమిషన్ కేసు



ప్రజాభూమి విశాఖపట్నం

రాష్ట్ర ప్రభుత్వం పై జాతీయ మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు చేసిన విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ దృష్టికి సోమవారం ఉదయం తీసుకెళ్లినట్లు అలాగే నిందితుల పై చర్యలు తీసుకోవాలని,హోటల్ వద్ద జరిగిన సంఘటన తాలూక సిసీ ఫుటేజ్ బయట పెట్టాలని కోరినట్లు తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ తెలిపారు. కేసు డైరీ నెంబర్ 124787/×/2025 గా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం మీద కేసు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ తనపై దాడి జరిగి మూడు వారాలు అయినప్పటికీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినప్పుడు ఆయన సానుకూలంగా స్పందించారు. అయితే సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ చెప్పిన గాజువాక ఏసిపి, సీఐ ఆయన మాటలు కూడా లెక్క చేయడం లేదు. కేసు నమోదు చేయడంలేదువిశాఖ ను బీహార్ లాగా తయారు చేశారు. గాజువాక అంతా ఒక మాఫియాలో తయారయింది.సామాన్యులకు భద్రత ఇవ్వలేని పోలీస్ డిపార్ట్మెంట్... 21న ప్రధాన మంత్రి విశాఖపట్నం వస్తే భద్రత కల్పించగలరా అనే అనుమానం వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వారి అనుచరులు వంద మందికి పైగా నా పై దాడికి పాల్పడ్డారని, గాజువాక పోలీసులకు పిర్యాదు చేసినా, పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేసు నమోదు చేయలేదు అన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ గా కలెక్టర్ దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మనుషుల్ని చంపేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు

.పల్లా ముఖ్య అనుచరుడు మురళియే ప్రధాన నిందితుడు

పల్లా శ్రీనివాస్ ముఖ్య అనుచరుడు మురళి నా పై దాడికి సూత్రదారి అని, మిగతా వాళ్లని ప్రేరేపించి, పురిగొల్పి నా పై దాడి చేయించారని చెప్పారు. 100 మంది వరకు నా మీదకి దాడి చేసేందుకు వచ్చారన్నారు. నా పై జరిగిన హత్యాయత్నం లో ప్రసాదుల శ్రీనివాస్ ప్రమేయం కూడా వుంది అన్నారు. పల్లా శ్రీనివాస్ తో పాటు వీరి పైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విశాఖ జిల్లా డిసిసిబి చైర్మన్ కోన తాతారావు ప్రమాణస్వీకారం మహొత్సవం
### పాల్గొన్న జనసేన శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి


విశాఖపట్నం మర్రిపాలెం ఉడా లే అవుట్ డిసిసిబి ప్రధాన కార్యాలయం లో డిస్ట్రిక్ట్ కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్(డిసిసిబి) విశాఖ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న కోన తాతారావు.ప్రమాణ స్వీకార మహోత్సవలి కార్యక్రమంలో పాల్గొని సాలువతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు.పంచకర్ల రమేష్ బాబులి ఈ యొక్క కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్లమెంటు సభ్యులు.సీఎం రమేష్.పాల్గొనడం జరిగింది వీరితోపాటు పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## బంగారు గొలుసు స్నాచింగ్ కేసులో ఇద్దరు అలవాటు నేరస్తులు అరెస్ట్



ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

ఉదయం 11:00 గంటల సమయంలో, శ్రీమతి ఉరుకుటి నూకలమ్మ (లేట్ ముసలయ్య భార్య, వయస్సు 60 సంవత్సరాలు) గారు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేశారు. ఆమె తన చిన్న కుమారుని ఇంట్లో నివసిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఆమె కుమారుడు, కోడలు, మరియు వారి పిల్లలు బెడ్రూమ్లో నిద్రిస్తారు. ఆమె ప్రధాన హాలులో, కిటికీ దగ్గర నిద్రిస్తుంటారు.తేదీ 26.05.2025, రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులు నిద్రించగా, నూకలమ్మ గారు కిటికీ దగ్గర తలుపు వేసుకుని పడుకున్నారు. తేదీ 27.05.2025 అర్ధరాత్రి 02:00 గంటల ప్రాంతంలో, ఆమె గాఢనిద్రలో ఉండగా, ఒక గుర్తు తెలియని వ్యక్తి కిటికీ దగ్గరికి వచ్చి, ఆమె మెడలో ఉన్న రెండు పేటల బంగారు గొలుసును లాక్కొని పారిపోయాడు.ఆమె అరుపులు విని, ఆమె కుమారుడు సన్యాసిరావు బయటకు వచ్చి, పల్సర్ బైక్పై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు పారిపోతున్న దృశ్యం చూశాడు. వారిని పట్టుకునేందుకు ప్రయత్నించినా, బంగారు గొలుసుతో పరారయ్యారు. దీంతో ఆమె పోలీసులను సంప్రదించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మేరకు గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో స్నాచింగ్ కేసు నమోదవడంతో, విశాఖపట్నం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, శ్రీమతి కె.లతా మాధురి (%ణజూ - జతీఱఎవం%) మరియు శ్రీ మోహన్ రావు (%ాణజూ - జతీఱఎవం%) పర్యవేక్షణలో, శ్రీ డి. లక్ష్మణరావు (%ాజూ -% జోన్ 2), ఇన్స్పెక్టర్ శ్రీ కె. శ్రీనివాస్ రావు (సౌత్ సబ్ డివిజన్ %-% క్రైం) ఆధ్వర్యం లో %ా×ూా%. మన్మధరావు మరియు %ూజం 3098, 3399, 3394, 3794, ఎ+% సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి క్లూస్ సేకరించారు.పోలీస్ క్రైం టీం ఉత్తమ దర్యాప్తు నైపుణ్యం చూపుతూ, నిందితుల సమాచారం సేకరించి, 01.06.2025 రాత్రి 8:00 గంటలకు, ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.నిందితుల ఒప్పంద ప్రకారం, ఈ కేసులో %జతీ చీశీ. 237/2025, ఖ/ూ 304(2) దీచీూ% కింద, మొత్తం రూ.56,250/- విలువైన రెండు పేటల బంగారు గొలుసు మరియు %ూబశ్రీఖతీ చీూ% 150 బైక్ను స్వాధీనం చేసుకున్నారు.



## జీవన నాణ్యతకు, శ్రేయస్సుకు సరళ యోగా



- రోజూ కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించండి
- విజయవంతంగా పారిశుధ్య కార్మికుల థీమ్ యోగా
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మనసు, శరీర సంబంధాన్ని మెరుగ్గా అనుసంధానించి జీవన నాణ్యతకు, శ్రేయస్సుకు ఉపయోగపడే సరళ యోగా అభ్యసనానికి రోజులో తప్పనిసరిగా కొంత సమయాన్ని కేటాయించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పారిశుద్ధ్య కార్మికులకుసూచించారు.యోగాంధ్ర-2025 మాసోత్సవాల సందర్భంగా సోమవారం విజయవాడలోని బీఆర్టీఎస్ యోగాస్ట్రీట్ నందుజిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యం లో పారిశుద్ధ్య కార్మికుల థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం, వివిధ శాఖల అధికారులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఉదయం విధులకు ఉపక్రమించే ముందు వీలున్నంత సమయాన్ని యోగాకు కేటాయించాలని, దీనివల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం చేకూరి ఉత్సాహంగా పనిచేసేందుకు వీలుంటుందన్నారు. కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్లో చాలా సరళమైన ఆసనాలు ఉన్నాయని.. వీటిని చాలా తేలిగ్గా ప్రాక్టీస్ చేయొచ్చన్నారు. ఈ వర్గం ఆ వర్గం అని కాకుండా సమాజంలోని ప్రతివర్గానికి యోగా విశిష్టతను వివరించి, ఆయా వర్గాల ప్రజలు జీవితాంతం యోగాసనాలను ఆచరించి ఆనం దంగా జీవించేలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందని వివరించారు.యోగా చేయండి.. ఆరోగ్యంగా ఉండండి, యోగా చేయండి.. రుగ్మతలకు దూరంగా ఉండండి, భారత దేశం ప్రపంచానికి అందించిన గొప్ప దివ్య ఔషధం.. అంటూ పారిశుద్ధ్య కార్మికులతో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్, కమిషనర్ పాల్గొని, యోగా ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, డీఎంహెచ్వో డా. ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డా. వి.రాణి, డా. రామత్లేహి, డా. రత్నప్రియ దర్శిని, యోగా ట్రైనర్లు సత్యనారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తా..
### - జాయింట్ కలెక్టర్గా ఎస్.ఇలక్కియ బాధ్యతల స్వీకరణ



ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

కీలకమైన ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించినందుకు చాలా ఆనందంగా ఉందని.. జిల్లా సమగ్రాభివృద్ధికి అధికారులతో కలిసి కృషిచేస్తానని నూతన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు.ఎస్.ఇలక్కియ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇలక్కియ మాట్లాడుతూ శూన్య పేదరికంతో పాటు స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించనున్నట్లు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్గా, కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్గా పనిచేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఇలక్కియ.. కలెక్టర్ డా. జి.లక్ష్మీశను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.నూతన జాయింట్ కలెక్టర్కు విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్వో ఎ.పాపారావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్కు 117 అర్జీలు- అర్జీల సత్వర పరిష్కారంతో పాటు నాణ్యతా ప్రధానం

### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 117 అర్జీలు వచ్చాయని, అర్జీలను సత్వరం పరిష్కరించడం ఎంత ప్రధానమో నాణ్యతతో పరిష్కరించడం అంతకంటే ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో



మొత్తం 117 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ సేవలకు సంబంధించి 40 అర్జీలు, పోలీస్ శాఖకు 16, మునిసిపల్, పట్టణాభివృద్ధికి 15 అర్జీలు వచ్చాయి. పౌర సరఫరాలు, పంచాయతీరాజ్ విభాగా లకు సంబంధించి ఏడు చొప్పున అర్జీలు రాగా బీసీ కార్పొరేషన్కు అయిదు అర్జీలు వచ్చాయి. ఏపీఎస్ఆర్టీసీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, గృహ నిర్మాణం, మార్కెటింగ్, సర్వే విభాగాలకు మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. ఏపీసీపీడీసీఎల్, సహకారం, ఆరోగ్యం, ఇరిగేషన్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు రాగా, డీఆర్డీఏ, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, రవాణా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని నిర్దిష్ట గడువులోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్య పరి ష్కారం అనేది స్వర్ణాంధ్ర సాకారానికి పునాది కాగలదని, ఈ విషయాన్ని గమనించి అర్జీల పరిష్కారంపై అధి కారులు దృష్టిసారించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కొప్పిశెట్టి వెంకటేష్ ని కలిసిన మూలపర్ర ఏపీఐఐసీ నిర్వాసితుల బాధితులు

### సమస్యను హెూం మంత్రి అనిత దృష్టికి వెళ్లి పరిష్కరిస్తనాని హామీ



ప్రజా భూమి ప్రతినిధి నక్కపల్లి

హెూం మంత్రి అనితమ్మ ప్రధాన అనుచరుడైన కొప్పిశెట్టి వెంకటేష్ నక్కపల్లి మండల టీడీపి అధ్యక్షుడిగా పనిచేసి కార్యకర్తల కష్టాల్లో పాలు పంచుకుంటూ,వారి సమస్యలను పరిష్కరించడంతో ప్రజా మన్ననలు పొందిన ఆయన సేవలు మండలానికే పరిమితం కాకుండా నియోజవర్గ నాయకులకు,కార్యకర్తలకు చేదోడుగా ఉండాలని ఇటీవల నిర్వహించిన మహానాడులో నియోజవర్గ టిడిపి కన్వీనర్ గా హెూం మంత్రి అనిత ప్రకటించారు.సోమవారం నక్కపల్లిలో టీడీపీ పార్టీ నియోజక వర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ని వేంపాడు రెవెన్యూ పరిధి, అమలాపురం పంచాయితీ శివారు మూలపర్ర గ్రామ ఏపీఐఐసీ నిర్వాసితులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు.ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ఇచ్చిన గ్రామ కంఠం సర్వే నంబర్ 383/5,మరియు రాస్తా 386/1 సర్వే నంబరులో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం సరిగా కట్టలేదని వాపోతూ వినతి పత్రం అందజేశారు.10 లక్షలు ఉన్న ఇంటికి 34 లక్షలు రికార్డు చేశారని,మరికొన్ని ఇళ్ళకి 8 లక్షల విలువ ఉన్న చాలా తక్కువ విలువ 3.50 లక్షలు మరియు 4 లక్షలు రికార్డు చేశారని తెలిపారు.5 లక్షలు విలువ గల ఇంటికి 1 లక్ష రూపాయలు రికార్డు చేసారని చెప్పడంతో మరల రీ సర్వే చేసి న్యాయం చేయమని మరియు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెళ్లి అయిన ఆడపిల్లలకి కూడా వర్తింపచేయాలని ఆయనని కోరారు.వెంకటేష్ వెంటనే స్పందిస్తూ హెూం మంత్రి అనిత దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెదపూడి శంకరరావు,ఉప సర్పంచ్ గంటా నరసింగరావు,నాయకులు ఎరిపిలిఅప్పలరాజు, నిర్వాసితులు సురకాశుల బాబ్జీ,నూకరాజు, చంటమ్మ.సత్తిబాబు,అడపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 4వ తేదీన జరగబోయే వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలి

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పార్లమెంటు నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ ముదునూరి మురళీకృష్ణ రాజు.




ప్రజా భూమి ప్రతినిధి తాడేపల్లిగూడెం

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం మరియు వెన్నుపోటు దినం పోస్టర్ ను ఆవిష్కరించి తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం ముఖ్య అతిథిగా మురళిరాజు పాల్గొన్నారు.ఈ సంపీపీలు, ఎంపీటీసీలు,సర్పంచులు,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారుదర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ జూన్ 4వ తేదిని జరగబోయే వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమంలో , నియోజవర్గం సమన్వయకర్త వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యక్రమం విజయవంతం చేయాలని మురళిరాజు చూసించారుఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి అండ్ తాడేపల్లిగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొట్టు సత్యనారాయణ ,నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు పార్లమెంట్ సమన్వయ కమిటీ సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు సభ్యులు మరియు మండల పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్లు,మున్సిపల్ వార్డ్ మెంబర్స్,జడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## నిడదవోలు పురపాలక సంఘం వైస్-చైర్ పర్సన్ గా షేక్ వజీరుద్దీన్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు

రాష్ట్ర ఎన్నికల సంఘము, ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారి నోటిఫికేషన్ మేరకు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి, తూర్పు గోదావరి జిల్లా ఆదేశములు ఫారం-1, మే 27 తేది ఇచ్చిన ఉత్తర్వులు మేరకు వైస్ ఛైర్మన్ ఎన్నికల ప్రక్రియ ను సోమవారం నిర్వహించడం జరిగిందనీ ప్రిసైడింగ్ అధికారి నిడదవోలు పురపాలక సంఘం, ఏపీ ఎంఐపీ ప్రొజెక్ట్ డైరెక్టర్ ఏ. దుర్గేష్ ఒక ప్రకటనలో తెలియచేసారు.జూన్ 2 వ తేదీ సోమవారం గం.11గంటలకు ప్రత్యేక సమావేశమును నిడదవోలు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలోని మున్సిపల్ కౌన్సిల్-హాలు నందు నిర్వహించుటకు 28 వార్డు సభ్యులకు మరియు ఎక్స్ అఫిషియో సభ్యులకు ఫారం %-% 11 నందు నోటీసు జారీ చేయడమైనదన్నారు. నిడదవోలు పురపాలక సంఘం నందు (28) మంది వార్డు సభ్యులు మరియు (1)ఎక్స్ అఫిషియో సభ్యులు వెరసి మొత్తము 29 మంది సభ్యులు గాను ఈరోజు సోమవారం 15 మంది సభ్యులు హాజరు అయినారు. ఎన్నికల నిర్వహణ కోసం కోరము సరిపోయినందున ఎన్నికల నియమ నియమావళిని అనుసరించి వైస్-చైర్ పర్సన్ నిడదవోలు పురపాలక సంఘం పదవికి నిర్ణయించిన సమయములో ఎన్నిక నిర్వహించడమైనదన్నారు. సోమవారం సమావేశమునకు (14) మంది వార్డు సభ్యులు గైర్హాజరు అయినారు. ఈ సందర్భంగా విప్ జారీ చేయుటకు గాను ఏ పార్టీ వారును వారి విప్ ను ఎన్నిక జరుగు ముందు రోజు అనగా జూన్ 1 వ తేది ఉదయం గం.11 గంటల లోపు సమర్పించి లేదన్నారు.వైస్-చైర్ పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని వైస్ చైర్ పర్సన్ పేరును ప్రతిపాదించవలసినదిగా హాజరైన కౌన్సిల్ సభ్యులను కోరడమైనదనియు, 22వ వార్డు మెంబరు అయిన షేక్ వజీరుద్దీన్ గారి పేరును వైస్ చైర్ పర్సన్ అభ్యర్ధిగా 4వ వార్డు సభ్యురాలు గంగుల వెంకట లక్ష్మి ప్రతిపాదించగా, 23 వ వార్డు సభ్యురాల మద్దిపాటి బలపరచినారనీ తెలిపారు. సమావేశంలో తదుపరి ప్రిసైడింగ్ ఆఫీసర్ హెూదాలో ఇతర ప్రతిపాదనలు కోరగా ఎటువంటి ప్రతిపాదనలు వచ్చియుండలేదన్నారు.

అందుపై వైస్-చైర్ పర్సన్ గా ఈ సందర్భంగా ఒక్క పేరు మాత్రమే ప్రతిపాదించినందున 22వ వార్డు కు చెందిన షేక్ వజీరుద్దీన్ వారిని నిడదవోలు పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవముగా ఎన్నుకోవడమైనదని అడపా దుర్గేష్, ప్రిసైడింగ్ ఆఫీసర్ అడపా దుర్గేష్ తెలియజేసినారు. ఈ స్పెషల్ మీటింగ్ నందు పర్యవేక్షణ అధికారిగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు , నిడదవోలు పురపాలక సంఘం కమిషనర్ టి.ఎల్.పి. ఎస్.ఎస్. కృష్ణవేణి , కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎక్స్ అఫిషియో సభ్యులు మంత్రి, స్థానిక శాసన సభ్యులు కందుల దుర్గేష్, ఇతర గౌరవ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు.

# సూపర్ 6 పథకాలు అమలు చేయాలి

ప్రజాభూమి, వేలేరుపాడు




ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ 6 పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా సోమవారం అన్నిచోట్ల ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వెంటనే సూపర్ 6 పథకాలతో పాటు ఇతర హామీలను కూడా అమలు చేయాలన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి ప్యాకేజీలు అందించి పునరావాసం కల్పించాలన్నారు. అనేక ఏళ్లుగా నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే వాటిని పరిష్కరించాలన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీతో అందించాలన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో మరిన్ని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశ రాము, రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్, నాయకులు పిట్టా వీరయ్య ,మడివి కామయ్య, వెంకటేశ్వర్లు, బంధం నాగేశ్వరావు, కంకాల గంగరాజు ,బంధం అర్జున్, బుడిబుడి జానుబాబు ,సోడే ప్రసాద్ ,సోడే సత్తిబాబు ,సోడే చిన్నమి ,కారం రాజమ్మ, బంధం జానకి, బంధం చుక్కమ్మ, మడకం దుర్గారావు ,కరక ముత్యాలు, బంధం పెద్ద నాగేశ్వరావు, తాటి దుర్గారావు, భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి..

## 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాలు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి




.దోమలు వ్యాప్తిచెందకుండా తద్వారా జిల్లాను మలేరియా రహిత జిల్లాగా మార్చాలని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. సోమవారం చింతలపూడి తహాశీల్దారు కార్యాలయంలో ఈనెల 30వ తేదీ వరకు నిర్వహించే మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా ముద్రించిన మలేరియా మాసోత్సవ గోడ పత్రికలను, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటిపరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. నిల్వనీటిలో దోమలు వృద్ధిచెందకుండా లార్వీసైడ్ మందులు స్ప్రే చేయాలన్నారు. డ్రై డే లను పాటిస్తూ నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా ఆర్.మాలిని, చింతలపూడి సబ్ యూనిట్ మలేరియా అధికారి ఎన్. ఏ. ప్రసాద్, రాఘవాపురం, ఎర్రగుంటపల్లి వైద్యధికారులు కె. నరేష్.,చైతన్య, ఎమ్. పి. హెచ్. ఇ ఓ శ్రీనివారరావు, సూపెర్వైసర్ లు రవి, ప్రమీలకుమారి, మలేరియా హెల్త్ అసిస్టెంట్ కె. శ్రీనివాసరావు ఉన్నారు.

# ఈడ చైర్మన్ పెద్ది బోయిన శివప్రసాద్ కీ శుభాకాంక్షలు తెలియజేసిన ఏలూరు జనసేన నాయకులు..

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక చలసాని గార్డెన్స్ నందు ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పెద్ది బోయిన శివ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, సరిది రాజేష్, కస్తూరి సాయి తేజస్విని, రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, జనసేన రవి , బోండా రాము నాయుడు, వేముల బాలు, ఆనంద్, వాసు నాయుడు, యడ్లపల్లి మమతా తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రాంతంలో అక్రమ కట్టడాలను తొలగించాలి

ప్రజాభూమి,బుట్టాయగూడెం:



షెడ్యూల్ ప్రాంతంలో అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదివాసి ఐక్య కార్యాచరణ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించారు. ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్యకార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న అన్ని రకాల అక్రమ కట్టడాలను తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై జేఏసీ నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ప్రకారం ఇటీవల ఏఎస్ఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి అన్ని రకాల అక్రమ కట్టడాలు తొలగించడానికి చర్యలు తీసుకున్నారని అన్నారు. అదేవిధంగా ఏలూరు జిల్లాలో కూడా ఏజెన్సీలో అక్రమ కట్టడాలను తొలగించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సినదిగా కలెక్టర్ ని కోరుతూ సంబంధిత వినతిపత్రం మండల తహసిల్దార్ కు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సోడెం ముక్కయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు రవ్వా బసవరాజు, సర్పంచ్ ల ఛాంబర్ మాజీ అధ్యక్షుడు కుంజ వెంకటేశ్వరరావు, కె.ఆర్. పురం సర్పంచ్ ఉయికే బొజ్జి,ఆదివాసి కొండరెడ్ల సంఘం జిల్లా కార్యదర్శి పట్ల రమేష్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





దెందులూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ, శ్రీరామావరం గ్రామ ముద్దుబిడ్డ మోత్కూరి శోభన్ బాబు (నాని) జన్మదిన వేడుకలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పెరుగు గూడెం గ్రామం మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు, జోగన్నపాలెం సాహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు డాక్టర్ పసుమర్తి మధుబాబు, క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, బొద్దేటి మోహన్ బాబు ఇప్పిలి వెంకటేశ్వరరావు ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో దెందులూరు నియోజకవర్గం తెలుగు మోతుకూరి నాని బాబు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# 10 పంచాయతీల్లో మంచినీటి ట్యాంకర్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి





ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం లోని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సుడిగాలి పర్యటన చేశారు. మండలంలో మద్యబ్రింకలపాడు, జీలుగుమిలి, పాలచర్ల, సిరివారిగూడెం,మడకం వారిగూడెం, పి.అంకంపాలెం. రౌతుగూడెం, ములగళంపల్లి, అంకన్నగూడెం, గోపాల పురం గ్రామాల్లోని 10 పంచాతిలో సుమారు 3కోట్ల 53 లక్షల వ్యయం తో ఆర్,డబ్ల్యు,ఎస్ అద్వర్యం లో నిర్మించబోతున్న వాటర్ ట్యాంక లకు శంఖుస్థాపన చేశారు.మంచినీటి ఎద్దడి అలాగే వాటర్ ట్యాంకుల శిధిలా వ్యవస్థకు చేరుకోవడం తో ప్రజల దాహార్తి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం నూతన వాటర్ ట్యాంక్ ల నిర్మాణాలను చేపడుతోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ముందుటుంద న్నారు. అనంతరం జీలుగుమిల్లి, పి.అంకం పాలెం లో ఏర్పాటు చేసిన రేషన్ షాపులను ఎమ్మెల్యే ప్రారంభించి,లబ్దిదారులకు రేషన్ అందజేసేరు.గత ప్రభుత్వం లో ఇంటింటికి రేషన్ అందిస్తామని ప్రజలను మబ్బి పెట్టి పలు అక్రమాలకూ పాల్పడ్డారని అన్నారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా రేషన్ షాప్ వద్దే రేషన్ తీసుకొని విధానం తీసుకురావడం మంచి పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్,మండల జన సేన అధ్యక్షులు పసుపులేటి రాము,టిడిపి అధ్యక్షులు సుంకవల్లిసాయి, సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# శతాబ్ది కాలంగా ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ నిరంతర పోరాటాలు

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్.**

ప్రజాభూమి, బుట్టాయగూడెం :




గత శతాబ్ద కాలంగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు, రక్తతర్పణ చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ అన్నారు. సిపిఐ పార్టీ మండల 14వ మహాసభలు పార్టీ సీనియర్ నాయకుడు ఉయికే చంద్రం అధ్యక్షతన బుట్టాయగూడెంలో సోమవారం నిర్వహించారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ట పరచుకోవడం కోసం, గతంలో జరిపిన పోరాటాలను మననం చేసుకొని, సమీక్షించుకోవడం కోసం, భవిష్యత్ పోరాటాలను రూపొందించుకోవడం కోసం మహాసభలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఈనెల రెండవ తేదీ, బుట్టాయిగూడెంలో 14వ మండల మహాసభలు, జులై 5 ,6, 7 తేదీలలో జిల్లా మహాసభలు చింతలపూడిలో, ఆగస్టు 24 వ తేదీ నుండి 27 వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు ఒంగోలులో, సెప్టెంబర్ 25వ తేదీ నుండి 31 తేదీ వరకు ఆల్ ఇండియా మహాసభలు చండీగఢ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల నిర్వహణ సీపీఐ పార్టీకి ఎంతో కీలకమని స్పష్టం చేశారు. . ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు రంగానికి అప్పగించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేక చతికిలపడిందని విమర్శించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య మాట్లాడుతూ సారా పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్న ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ హామీల్లో ఉన్న ఉచిత బస్సు, ప్రతి మహిళకు 15 వందల రూపాయలు వంటి పథకాలు పక్కన పెట్టేశారని విమర్శించారు. సహజ వాయువు గ్యాస్ నిక్షేపాలు గుజరాత్ ప్రైవేట్ కార్పొరేట్ రంగాలకు అమ్ముతున్నారని విమర్శించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్మి అధికారం ఇస్తే నట్టేటా ముంచారని అన్నారు.అటవీ బంజర భూములుపై గిరిజనులకు హక్కులు కల్పించాలి అని డిమాండ్ చేశారు.పోగొండ ప్రాజెక్ట్ నీళ్ళు ప్రజలకు అందుతుందంటే అది ముమ్మాటికి కమ్యూ నిస్టు పార్టీ పోరాటమే అని చెప్పారు.కోవ్వాడ రిజర్వా యర్ నిర్మాణానికి కూడా సిపిఐ ఎంతో కృషి చేసిందని, ఈ విషయం రికార్డుల్లో ఉందని గుర్తు చేశారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం అలుపెరగని పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదే అని ఆయన అన్నారు. భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని కమిటీని కోరారు.ప్రజా సమస్యలపై వంద సంవత్సరాలుగా రక్తదర్పణ చేసి నిరంతర పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. ఈ మహాసభలకు సిపిఐ పార్టీ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య, కొయ్యలగూడెం సిపిఐ మండల కార్యదర్శి ఆంజనేయరాజు, మండల నాయకులు చోడెం దుర్గ, బేతి కిషోర్,జీలుగుమిల్లి మహిళా నాయకురాలు నాగమణి, తెల్లం మునేశ్వరరావు, మడకం గంగరాజు, కె సూర్యచంద్రం, గంగరాజు, బి ముత్యాలమ్మ, కె. రామలక్ష్మి, రమణ సాయి, చోడెం వెంకటేశ్వరరావు, రాము తదితరులు పాల్గొని, ప్రసంగించారు.

# శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ,మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,గడ్డమనుగు రవికుమార్.

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ పాల్గొన్నారు.అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.గ్రామంలోని ప్రతి కుటుంబం సుభిక్షం గా ఉండాలని కోరారు.అమ్మవారికి జాతర సందర్భంగా ఎమ్మెల్యే 30 వేల రూపాయలు విరాళంగా అందజేశారు. జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్ 5116 రూపాయలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల ప్రెసిడెంట్ పసుపులేటి రాము,జనసేన గ్రామ ప్రెసిడెంట్ బందారు అనిల్,టీడీపీ ప్రెసిడెంట్ పానుగంటి శ్రీను.కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏలూరులో నూతన "బన్ టీ కేఫ్ "ప్రారంభం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



బన్ టి కేఫ్ నూతన వ్యాపారాన్ని సోమవారం మెయిన్ బజార్. పెద్ద పోస్ట్ ఆఫీస్ రోడ్డు లోని కుండీ సెంటర్ వద్ద ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కేఫ్ లో 8 రకాల ఫ్లేవర్స్ తో టీ, లస్సీ, కూలంగ్ స్నాక్స్ ,మోజీటోస్, కాఫీ, బ్లాక్ టీ లతో పాటు,(బన్ మస్కా) మా ప్రత్యేకతని నిర్వాహకులు జర్నలిస్ట్ హరీష్ తెలియజేశారు. బన్ టీ ఫ్రాంచైజీలు దేశవ్యాప్తంగా 175 ఔట్ లెట్స్ అధిగమించి ఉన్నాయన్నారు. అన్ని పార్టీ ఫంక్షలకు రుచిగా, సూచిగా మా సర్వీసును వేడివేడిగా, చల్ల,చల్లగా గా సకాలంలో అందిస్తామన్నారు. మిత్రులు శ్రేయోభిలాషులు మా ఆహ్వానం మేరకు ఒక్కసారి విచ్చేసి తమ వ్యాపార అభివృద్ధికి తోడ్పడవలసిందిగా సవినయంగా కోరుకుంటున్నామన్నారు.

# మొక్కల పెంపకానికి ప్రజల సహకారం కి ఇదే ఆహ్వానం:ఉచితంగా మొక్కలు పంపిణీకి చేయాలి

**జూన్ 5 వ తేదీ జిల్లా వ్యాప్తంగా 4 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమం**

**జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మొక్కలు నాటాలి**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం,




ఉపాధి హామీ పథకం కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టినట్లు, అందులో భాగంగా పెంచిన మొక్కలని నాటే కార్యక్రమం లో అన్ని ప్రభుత్వ శాఖలు లక్ష్యాలను అనుసరించాలని క్షేత్ర స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మొక్కలు నాటే కార్యక్రమం పై అధికారులకి సూచనలను చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి 14 శాఖలకు చెందిన ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని, జూన్ 5 వ తేదీ గురువారం నూరుశాతం మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు పెంచే విధంగా గత ఆరు నెలలుగా లక్ష్యాలను సాధించడం, మొక్కలు సిద్ధం చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరుగుతోందని, అందులో భాగంగా తూర్పు గోదావరి జిల్లా కు నాలుగు లక్షల మొక్కలు నాటి, పెంచే లక్ష్యాలను సాధించాలన్నారు. రానున్న రెండు రోజులలో క్షేత్ర స్థాయిలో చక్కటి కార్యాచరణ సిద్ధం చూసుకొని, నివేదిక అందచేయాలని ఆదేశించారు. ప్రజలలో పర్యావరణ అవగాహన పెంచడం, హరితవాతావరణాన్ని రూపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం విస్తృత స్థాయిలో కార్యకలాపాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. నీటి వనరుల లభ్యత అనుగుణంగా ఆయా ప్రాంతాలకి అనుకూలం గా ఉండే మొక్కలు నాటడం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. రోడ్డు కు ఇరువైపులా, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ప్రాంగణాలలో , నైపుణ్యాభివృద్ధి, ఏపీఐఐసి, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటే కార్యక్రమం సంబంధించి సమగ్ర ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అకిరా మియావాకి పద్ధతి పై దృష్టి సారించాలి – కలెక్టర్ పి ప్రశాంతి అకిరా మియామీ దట్టమైన చిట్టడవి పద్ధతి ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం పై దృష్టి పెట్టాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ స్థలంలో చిన్న స్థలంలో ఎక్కువ మొక్కలను నాటి, తక్కువ కాలంలో సాంద్రమైన అడవులను సృష్టించవచ్చు అని పేర్కొన్నారు. అందు కోసం జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అధికారులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అనువైన ప్రదేశం గుర్తించడం ముఖ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో ప్రారంభమైన రేషన్ షాపులు

ప్రజాభూమి ,వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో ఆదివారం రేషన్ షాపుల పునర్ ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తాసిల్దార్ డి వి సత్యనారాయణ అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు ప్రారంభించడం జరిగింది. మండలంలోని దరిదాపు అన్ని రేషన్ దుకాణాలు ఆదివారం ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ డీలర్లకు ప్రధాని కూడా మైన సూచనలు ఇచ్చారు ప్రజలకు అందుబాటులో ఉండే 15 రోజులు రేషన్ సరుకులు అందించాల్సిన అవసరం ఉందని వృద్ధులకు వారి వారి గృహాల వద్ద పంపిణీ చేసే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, నాయకులు కుక్కునూరు సత్తిపండు ,పసుపులేటి లక్ష్మయ్య , కొమ్మన వెంకటేశ్వరరావు, కురుమళ్ళ సుధాకర్ ,రాంబాబు, రాధాకృష్ణ, ముత్యాలరావు, జనసేన మండల అధ్యక్షుడు గణేష్ల ఆదినారాయణ, క్రాంతి కుమార్, బిజెపి నాయకులు తదితరులంతా విరివిగా పాల్గొన్నారు.

## లిటిల్ స్టార్స్ ట్రస్ట్ చైర్మన్కు గోల్డ్ స్టార్ ప్రతిభా సేవ పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం బొజ్జ వారి తోటలో వున్న లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలు గుర్తించి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ చిక్కడపల్లి, త్యాగరాయ గాన సభ ఆడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు సినీ యాక్టర్ పృధ్వీరాజ్ , హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ డి.యస్.పి రామదాసు తేజవత్, టివి సీరియల్ యాక్టర్ నయ్ నీషా , టివి సీరియల్ యాక్టర్ మరియు యాంకర్ సుమీత్ , మెగా హెల్పింగ్ ఫౌండేషన్ శిరిషారెడ్డి చేతులు మీదుగా లిటిల్ స్టార్స్ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్మన్ టి.కామేశ్వరరావుకు గోల్డ్ స్టార్ ప్రతిభా సేవా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కామేశ్వరరావు మాట్లాడుతూ ఈ అవార్డు వల్ల తన బాధ్యత మరింత పెరిగిందని ఆయన అన్నారు.అవార్డు అందుకున్న ట్రస్ట్ చైర్మన్ కామేశ్వరరావును పలువురు అభినందించారు.

## రామచంద్రపురం పట్టణంలో మలేరియా మాసోత్సవాల ర్యాలీ.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం పట్టణంలో కోట హరిజన పేట, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద మలేరియా నివారణ మాసోత్సవాలు సంబంధిత అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరీష్ మాట్లాడుతూ జూన్ 1 తేదీ నుండి 30 తేదీ వరకు మలేరియా, దోమల ద్వారా సంభవించే డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులు సంభవించకుండా తీసుకునే చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఏ ప్రాంతంలో ఈ వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయో అక్కడ ముందుగానే పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన సదస్సు చేపట్టడం వలన వ్యాధి తీవ్రతను తగ్గించవచ్చునని తెలిపారు. అలాగే డాక్టర్ హేమ సుధీర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల అంతం మన చేతుల్లో ఉందని అన్నారు.వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత చేపట్టాలని ఈసందర్భంగా సూచించారు. జి కమల్ శేష డివిజన్ సూపర్వైజర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను గుర్తించుటకు అర్బన్ మరియు రూరల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలలో టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉన్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సత్యనారాయణ , సూపర్వైజర్ బి మరియమ్మ ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి సుభాష్ చే సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 9 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 7.76 లక్షల చెక్కులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఆంద్రంగి, కాపవరం, వెంకటాయపాలెం, కుందూరు, కుయ్యేరు, రామచంద్రపురం, కోలంక, అన్నయ్య పేట తదితర గ్రామాలకు చెందిన బాధితులకు ఈ చెక్కులు అందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఈ నిధులు వెచ్చించారని మంత్రి సుభాష్ తెలిపారు. బాధితులంతా మెరుగైన వైద్య సహాయం పొంది త్వరగా కోలుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. కష్టకాలంలో ఉన్న తమను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించిన, సీఎంకు నారా చంద్రబాబు నాయుడుకు, నిధులు మంజూరుకు కృషిచేసిన మంత్రి సుభాష్ కు బాధితులు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, పలువురు కూటమి శ్రేణులు,పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఆర్గనైజింగ్కార్యదర్శి బీసెట్టి అప్పలరాజు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామములో వైసిపి నేత సభ్యులు ముద్రగడపద్మనాభం, ముద్రగడ గిరి, అదేశానుసారం ఈనెల 4వ తేదీన వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వెన్నుపోటు దినం పోస్టర్ ను మండల వైసీపీ అధ్యక్షుడు గొల్లపల్లి సురేష్, గొల్లపల్లి కాశి విశ్వనాద్ చేతులు మీదుగా బిశెట్టి అప్పాలరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ప్రత్తిపాడులో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు అవ్వాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలిందని, దీనిని ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా ప్రతి వైసిపి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గుల్లంపూడి గంగాధర్, వైసిపి నాయకులుకేళంగి వీరబాబు, బుద్ధ నానాజీ, తోట గంగాధర్, తోట నాగేశ్వరరావు, దాసరి బుజ్జి, దెయ్యాల విష్ణు, రామిసెట్టి గోపి, రామిశెట్టి సత్యనారాయణ, మజ్జూరి రాజులు,బోసెట్టి వీరబాబు, నారిపిరెడ్డి నాగేశ్వరరావు, మజ్జూరి నాగేశ్వరావు, తర్రా బాబూరావు, బొసెట్టి నాగయ్య, బర్రె కొండలరావు, తదితరులు పాల్గొన్నారు..

## భీమేశ్వర స్వామి భూములు కౌలుకు వేలంపాట ఖరారు.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ద్రాక్షారామం గ్రామంలోని వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం తాలూకు భూములను మూడు సంవత్సరాల పాటుకౌలుకు వేలంపాట ఖరారైయ్యింది. ఈ మేరకు సోమవారం సహాయ కమిషనర్,ఆలయ కార్యనిర్వాహణాదికారిణి అల్లు దుర్గ భవాని, ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు.వేగాయమ్మ పేట,వేలంపాలెం, చోడవరం లో గల 17.46 సెంట్లు భూమి 2025 -26 నుండి 2027-28 వరకు 3 సంవత్సరాల పాటు కౌలుకు బహిరంగ వేలం నిర్వహించా 5,94,750 రూపాయలకు ఖరారైంది. గతంలో ఇవే భూములకు ఐదు లక్షల 74 వేలకు పాడుకున్నారు. వేగాయంపేట భూములకు సంబంధించి ఎం.పద్మేశ్ బాబు,కే.వర లక్ష్మి, ఆర్ కృష్ణ లు హెచ్చుపాటతో సోంతం చేసుకున్నారు,అలాగే వెలంపాలెం భూములకు ఆర్ శ్రీనివాసు, ఎం శ్రీనివాసులు హెచ్చు పాట ద్వారా భూములను కౌలుకు సొంతం చేసుకున్నారు. అదేవిధంగా చోడవరం భూములను యు సతీష్ హెచ్చిపాటద్వారా ఖరారు చేసుకున్నారు.కోటిపల్లి రోడ్ లో గల కళ్యాణ వేదిక డెకరేషన్లకు గతంలో 6,07,200/-లు ఉండగా ప్రస్తుతం ఈరోజు పాటలో ఒక సంవత్సరానికి 6,20,000రూపాయలకు పాడుకున్నారు. వాసంశెట్టి బీమ శంకర సూర్యనారాయణకు ఖరారైంది.దేవాలయంలో వివాహములు సందర్భంగా కళ్యాణమండపములు వేసుకునే హక్కునకు గతంలో సంవత్సరానికి 13,00,000 రూపాయిలు శిస్తు ఉండగా ఈ సంవత్సరం పాటలో 18,05,000 హెచ్చు పాటకు కోటిపల్లి సుబ్బారావు పాడుకున్నారు. ఈ బహిరంగ వేలంలో ఆలయ సహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారిణి , అల్లు వెంకట దుర్గా భవాని , రామచంద్రపురం దేవాలయ శాఖ తనిఖీదారులు ఆర్.బాలాజీ రాంప్రసాద్ పర్యవేక్షణలో నిర్వహించారు.



## జగ్గంపేటలో వికసిత కృషి అభియాన్ కార్యక్రమం

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట రైతు సేవ కేంద్రం 2 లో జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థ- కృషి విజ్ఞాన కేంద్రం, కలవచర్ల వారిచే నిర్వహించబడిన వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని భారత వ్యవసాయ పరిశోధనా మండలి “వికసిత కృషి సంకల్ప అభియాన్” అనే 15 రోజుల కార్యక్రమాన్ని మే 29 నుండి జూన్ 12 తారీఖు వరకు దేశమంతటా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా జాతీయ వాణిజ్య వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ ఎడ్యుకేషన్ శాస్త్రవేత్తలు, ఫ్లోరికల్చర్ రీసెర్చ్ డైరెక్టరేట్ శాస్త్రవేత్తలు మరియు కృషి విజ్ఞాన కేంద్రం, కలవచర్ల అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి తూర్పుగోదావరి, కాకినాడ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో పర్యటిస్తూ నేరుగా రైతుల వద్దకు చేరుకొని ఖరీఫ్ సాగుకు ముందు చేపట్టవలసిన చర్యలను, నూతన వ్యవసాయ సాంకేతికతలను మరియు రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల సబ్సిడీల గురించి వివరిస్తున్నారు.

02.06.2025 (సోమవారం ) నాడు డాక్టర్ ఎల్. కె. ప్రసాద్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ కార్తిరెడ్డి శ్యామల మరియు డాక్టర్ భాష్యం నాగేశ్వర రెడ్డి లతో కూడిన శాస్త్రీయ బృందం జగ్గంపేట రైతు సేవ కేంద్రం లో జగ్గంపేట ,మర్రిపాక మరియు రాజపూడి గ్రామాల నుండి విచ్చేసిన సుమారు 50 మంది రైతులతో కలిసి వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు పెద్దాపురం రైతు శిక్షణ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ హరి , మండల వ్యవసాయ అధికారి రెడ్ల శ్రీరామ్ , మండల ఉద్యానవన శాఖ అధికారిని శ్రీమతి లావణ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వివిధ శాస్త్రవేత్తలు వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం, సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా ఎరువుల వాడకం, నానో ఎరువుల గురించి చర్చించారు. వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనను నిర్వహించారు. రైతులు సన్న రకం వరిని పండించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. నిరుపయోగంగా ఉన్న భూములలో ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తామని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, జాతీయ పశుదన మిషన్, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (%ావీజు-ఙా%) వంటి ప్రభుత్వ పథకాల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఖరీఫ్ పంటలకు సంబంధించిన తాజా సాంకేతిక పరిజ్ఞానాల గురించి రైతులకు తెలియజేశారు. వ్యవసాయ మరియు అనుబంధ రంగాలైనటువంటి వ్యవసాయ పంటలు, ఉద్యానవన పంటలు, పశువులు మరియు చేపల యాజమాన్యంలో ఎలాంటి సలహాలు మరియు సమాచారం కొరకైనా కృషి విజ్ఞాన కేంద్రం, కలవచర్ల వారిని సంప్రదించవచ్చని వారు అన్నారు.

## పశువుల దాహార్తిని తీర్చుతున్న నీటి తొట్టెలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



వేసవి కాలంలో పశువుల దాహార్తిని తీర్చటానికి ఈ జీ ఎస్ అధికారులు మండలంలో అక్కడక్కడ నిర్మించిన నీటి తొట్టెలు ముగజీవాల దాహార్తిని తీర్చుతున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లె పండుగ అనే పథకం ద్వారా గ్రామాల్లో అనేక రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ముగజీవాల దాహార్తిని తీర్చటానికి ఈ నీటి తొట్టెలను అధికారులు నిర్మించారు. మండలంలోని వడ్డిగూడెం1, రాజుపేట2, రేఖపల్లి 2, పెద్దమట్టపల్లి 1, శ్రీరామగిరి1, రామవరం 2, చిన్నమట్టపల్లి 1, ములకనపల్లి 1, కుందులూరు1 మొత్తం మండలంలో 12 నీటి తొట్టెలను నిర్మించారు. ఈ పల్లె పండుగలో భాగంగా కూటమి ప్రభుత్వం గ్రామీణాభి వృద్ధికి పాటు పడుతుందని, ఇందులో భాగంగా ముగజీవాల దాహార్తిని తీర్చటానికి నీటి తొట్టెలు నిర్మించి చాలా మంచిపని చేసిందని పలువురు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్వాములవుదాం. భాను ప్రకాష్

ప్రజా భూమి జగ్గంపేట



ప్రతి ఒక్కరూ యోగాంధ్రలో భాగస్వాములవ్వాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీడి భాను ప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో జగ్గంపేట ఏపీఓ రమణ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు, మెట్లకు, సిబ్బందికి యోగాంధ్ర శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఏపీడి భాను ప్రకాష్,జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారికి ఆయుష్ ఆయుర్వేద డాక్టర్ రేణుక, యోగా గురువులు సూర్యనారాయణ మూర్తి, చంద్రమోహన్ లు పలు రకాల యోగాసనాలు వేయించి, ఆరోగ్య సూత్రాలు తెలియజేస్తూ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏపిడి భాను ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర ఉచిత యోగా శిబిరంలో ఉద్యోగులు, గ్రామస్తులు, ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ రోజూ యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు.యోగాను పూర్తిస్థాయిలో నేర్చుకుని పాటించడంతో జీవిత యోగాన్ని మార్చుకోవచ్చని సూచించారు.. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈ వారం అన్న క్యాంటీన్ దాత శిరసాని సింగర్ రావు నాగరత్నం దంపతుల పెళ్లిరోజు

ప్రజా భూమి జగ్గంపేట





స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట కు చెందిన టిడిపి నాయకులు శిరసాని సింగర రావు నాగరత్నం దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై సింగరరావు దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి అన్నా క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పేదవారి ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు రద్దు చేయడంతో ప్రతిపక్షంలో ఉండి కూడా తెలుగుదేశం ఎక్కడికి అక్కడ టిడిపి నాయకులు కార్యకర్తల సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో భాగంగా జగ్గంపేటలో కూడా గత మూడున్నర సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని మళ్లీ కూటమి ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ కు శంకుస్థాపన చేయడం జరిగిందని తొందర్లోనే ఏర్పాటు అవుతుందని అప్పటివరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, కుంచే రాజా, శిరసాని సందీప్, శిరసాని చందన శివ పూజ, పైడిపాల సూరిబాబు, రేఖ బుల్లి రాజు, బద్ది సురేష్, దేగల సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి గంగ, ఎండి.కాజా, నాగిరెడ్డి అనిల్, సందక శంకర్, పుర్రె వీరబాబు, గారపాటి సత్తిబాబు, కొత్త రాంపండు, గొర్లె వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం మండలం రమణయ్యపేట రేషన్ షాప్ లో దూకాల్ల ఒకతవకలు

### ఏలేశ్వరం తాసిల్దార్ కి ఫిర్యాదు చేసిన లబ్ధిదారులు

### రమణయ్యపేట చౌక దుకాణాన్ని తనిఖీలు చేసిన సివిల్ సప్లయిస్ అధికారి కె రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం రమణయ్యపేట చౌక దుకాణం నెంబరు మూడులో తూనికలలో తేడాలు ఉండడంతో లబ్ధిదారులు స్థానిక తహసిల్దార్ కు సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సివిల్ సప్లై ఆఫీసర్ కే.రవి షాప్ నెంబర్ 3 నీ సోమవారం తనిఖీ చేశారు. లబ్ధిదారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. షాపు యజమానురాలు అల్లూరి సత్య ను వివరణ అడిగారు.పాత పద్ధతిలోనే డబ్బాతో కొలత వేసి తూకం వేయడం వల్ల స్వల్ప తేడాలు వచ్చాయని డిప్యూటీ తాసిల్దార్ కు వివరించారు. చౌక దుకాణంలో స్టాక్ ను, డెలివరీ పుస్తకాలను పరిశీలించారు .స్థానికుల ఫిర్యాదు మేరకు నివేదిక తాసిల్దార్ కు అందజేస్తామని తెలిపారు. ప్రస్తుతానికి ఈ చౌక దుకాణంలో సరుకులు సక్రమంగా పంపిణీ చేయబడు తున్నాయన్నారు. జూన్ మొదటి తేదీన ఏలేశ్వరం మండలం రమణయ్యపేట లో ఉన్న మూడో నెంబరు చౌక్ ధరల



దుకాణంలో 10 కేజీలు ప్రభుత్వం ఇచ్చిన కార్డు ప్రకారం లబ్ధిదారులు ఇంటికి తీసుకుని వెళ్లి తమ కాటాలతో తూకం వేయగా 10 కేజీలు బియ్యానికి 8 కేజీలు ఉన్నాయని ఒకరు అలాగే తొమ్మిది కేజీలు ఉన్నాయని మరొకరు అలా ఎనిమిది మంది ఆదివారం ఆ రేషన్ డిపో నుండి బియ్యాన్ని ఇంటికి తీసుకుని వెళ్ళగా ఒక్కొక్కరికి ఒక్కొక్క కేజీ తక్కువ వచ్చిందని రేషన్ డిపో డీలర్ న్ని వివరణ కోరగా డీలరు సక్రమంగా సమాధానం చెప్పబోవడమే కాకుండా బియ్యాన్ని డొక్కులతో కొలిచి వేయడం వల్ల తమకు బియ్యం తక్కువ వస్తున్నాయని ఏలేశ్వరం తాసిల్దార్కు సోమవారం ఫిర్యాదు చేశారు. గత పాతిక సంవత్సరాల నుండి ఇదేవిధంగా బియ్యంగాని పంచదార గాని పప్పులు గాని , కాటా లేకుండా డొక్కుతో కొలిచి ఇస్తున్నారని తామె ఎవరికీ చేసినా ఎవరు పట్టించుకోలేదని రమణయ్యపేట చౌక ధరల డిపో లబ్ధిదారులు ఈ సందర్భంగా అధికారులకు విలేకరులకు తెలిపారు . దీనిపై సివిల్ సప్లై ఆఫీసర్ కె



రవి కుమార్ వివరణ కోరగా డిపోలో కాటా సక్రమంగానే ఉందని అయితే డీలరు డొక్కుతో కొలిచి బియ్యం సరఫరా చేయడం వల్ల ఒక కేజీ వరకు లబ్ధిదార్లకి నష్టం వచ్చినట్లు పేర్కొన్నారు. డిపో డీలర్ పై చర్య తీసుకునేందుకు ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని తెలిపారు.



# అభివృద్ధికి అందరూ సహకరించాలి

## -స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలి-మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కోరారు. వార్డు పర్యటనలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని హస్నాబాద్ లో పర్యటించారు. స్థానికులతో నేరుగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డు పరిధిలో రహదారులు, మురికి కాలువలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, నీటి సమస్యల గురించి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం చైర్మన్ తో పాటు ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య లు మాట్లాడుతూ, వార్డు లో వీధి వీధి తిరుగుతున్నామని, చాలా చోట్ల కాలువల పైన అక్రమ కట్టడాల ఉండడం వలన కాలువలోని నీరు అక్కడిక్కడే నిలిచిపోయి కాలువ నీరు రోడ్లపైకి రావడం వలన ప్రజలందరూ అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. అక్రమ కట్టడాలను తొలగిస్తే కాలువలోని సిల్ట్ ను తొలగించడానికి వీలుగా ఉంటుందని, ఇందుకు ప్రజలు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆసిఫ్, టీడీపీ నాయకులు జహూర్, వలి, ముబారక్, కో ఆప్షన్ మెంబర్ రహమత్, ఎమ్.హెచ్.ఓ. శోభన్ రెడ్డి, ఏ.సి.పి. చంద్రమ్మ, ఏ.ఈ. జనార్ధన్, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# విత్తన వేరుశెనగ కాయల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## -మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఆదేశాల మేరకుహిందూపురం మండలంలోని రైతులు విత్తన వేరుశెనగ కాయల కోసం మంగళవారం నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.సురేంద్ర నాయక్ తెలియజేశారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి హిందూపురం మండలం కు కే6 రకం 545 క్వింటాళ్లు కేటాయించినట్లు తెలిపారు. తెలియజేశారు.ఒక బస్తా 30 కేజీల పూర్తి ధర రూ.2790/- కాగా ఇందులో 40 శాతం సబ్సిడీ పోగా రైతులు రూ1694/- చెల్లించాలని తెలియజేశారు . అలాగే 0.50 సెంట్లు ఉన్న యెడల ఒక బస్తా, ఎకరా వరకు ఉంటే రెండు బస్తాలు, ఎకరా నుంచి ఆపైన భూమి కలిగిన రైతులకు గరిష్టంగా మూడు బస్తాల వంతున అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు తమ రైతు సేవా కేంద్రాల వెళ్లి విత్తన వేరుశనగ కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# లేపాక్షి లో వెన్నుపోటు దినం పోస్టర్లు విడుదల

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో సోమవారం వెన్నుపోటు దినం పోస్టర్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీన నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం పాలనలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఎన్నికల హామీలను నెరవేర్చలేదన్నారు. ప్రజలకు లేనిపోని హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అందుకు నిరసనగా జూన్ 4వ తేదీన హిందూపురం పట్టణంలో నిర్వహించే వెన్నుపోటు దినం కార్యక్రమానికి వైకాపా నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు బషీర్, మండల వైస్ కన్వీనర్ రవీంద్ర రెడ్డి, కోశాధికారి మాధవరెడ్డి, కార్యదర్శులు నరస, భాస్కర్ రెడ్డి, వైస్ సర్పంచి వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పన్న, మైనార్టీ సెల్ అన్సర్, నాయకులు లోక్నాథ్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వెంకటాపురం మూర్తి, గలిబి పల్లి అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన పరిహారం కోసం రైతుల వినతి

ప్రజాభూమి, ముదిగుబ్బ



జాతీయ రహదారి(342) తో భూమి కోల్పోయిన రైతులు తమకు న్యాయమైన పరిహారం అందేలా చూడాలని సోమవారం తహశిల్దార్ నారాయణ స్వామికి వినతిపత్రం అందజేశారు. ముదిగుబ్బ నుండి పుట్టపర్తికి వెళ్లే జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుకు రెండో విడతలో సేకరించిన భూమికి ప్రభుత్వం అందివ్వకనే కాంట్రాక్టర్ పనులు చేపట్టారన్నారు. తాము అభివృద్ధికి సహకరిస్తామని సబ్ రిజిస్టార్ విలువ ప్రకారమే తమ భూమికి పరిహారము అందుకోవాలని కోరారు. ఇప్పటికే గత ఆరు రోజులుగా తమ సమస్య పరిష్కరించే వరకు పనులు చేయకూడదని అడ్డుకున్నామన్నారు. రైతులు పగులు అడ్డుపడుతుంటే రాత్రివేళ పనులు చేసేందుకు గుత్తేదారు సిద్ధమయ్యారన్నారు. తమకు న్యాయమైన పరిహారం అంది వరకు పనులు జరగనివ్వమని ప్రాణ త్యాగానికైనా సిద్ధమని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి, తెలుగుదేశం నాయకులు సోముల ప్రకాష్ నాయుడు, బాసినేని రమేష్ బాబు, రైతులు వేలూరు ప్రభాకర్ నాయుడు, హనుమంతు, విశ్వనాథ్, రాగి నాయుడు, మునికుమార్, సనత్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి లో చౌక ధాన్యపు స్టోర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన తహసిల్దారు.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లే రహదారిలో ఉన్న ప్రభుత్వచౌక ధాన్యపు షాపును తహసిల్దార్ సౌజన్య లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంత మంది లబ్ధిదారులకు బియ్యం వేశారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన సమయాల్లో కచ్చితంగా లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలని డీలర్ కు సూచించారు. తూకాల్లో తేడాలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. లబ్ధిదారుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాల్సిన బాధ్యత డీలర్ దే నన్నారు. 15వ తేదీ వరకు నిత్యావసరాలను పంపిణీ చేయాలని డీలర్ చంద్రన్న కు సూచించారు. తాసిల్దార్ వెంట ఆర్ఐ ప్రమీలమ్మ, వీఆర్వో రాజేష్ ఉన్నారు.

# వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించాలి -విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ విషయంపై తహసీల్దార్ కార్యలయం వద్ద ఆందోళన చేసి, తహసీల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలు సమస్యలకు నిలయంగా ఉన్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని వాటిని పరిష్కరించాలన్నారు. అదే విధంగా వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను భర్తీ చేయాలని కోరారు .లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, నాయకులు తజాముల్, అల్తామాష్, ఆదర్శ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి-రెవెన్యూ అధికారులకు విన్నవించిన సిపిఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసిల్దార్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హిందూపురం సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని కేటాయించి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు లబ్ధిదారులకు చెల్లించాలని కోరారు. గత ఒకటిన్నర సంవత్సరం నుండి పేదల వేసుకున్న గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాలని, హిందూపురం రూరల్ మండలం కిరికెర పొలం, 65-2బి2 సర్వేనెంబర్ లో మూడు ఎకరాల 68 సెంట్లు విస్తీర్ణం, హిందూపురం పట్టణంలోని సిపిఐ కాలనీ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో సర్వేనెంబర్ 404-1ఎ నందు ఎకరా 47 సెంట్లు స్థలంలో పేదల వేసుకున్న గుడిసెలకు పట్టాల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పేద వర్గాలను ఆదుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు డి.బాబు, మారుతి రెడ్డి, చలపతి, నరసింహమూర్తి, జబివుల్లా, సిపిఐ సమితి సభ్యులు చాంద్ బాషా, లింగప్ప, శ్రీనివాసులు, నౌషాద్, జియా, అల్లా బకాష్, నాగేంద్ర, సురేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు అన్యాయం చేస్తే సహించేది లేదు...-447 మంది లబ్దిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

## -పట్టాలు ఇచ్చేవరకు పోరాటం ఆగదు

## -ఆందోళనలో నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



నిలువ నీడ లేని నిరుపేదలకు వారి సొంతింటి కలను నెరవేర్చాలని వామపక్ష నాయకుల ఆధ్వర్యంలో కొల్లకుంట సమీపంలో 447 మంది భూ పోరాటం ద్వారా గుడిసెలను వేసుకున్న అందరికి ఇంటి పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలను చేపడుతామని జిల్లా నాయకులు పేర్కొన్నారు. పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన వందలాదిమంది సొంత ఇల్లు లేని ఇల్లు పేదలు వామపక్ష పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి పట్టణ సమీపంలోని కొల్లకుంట వద్ద గుడిసెలను వేసుకున్నారని తెలిపారు. దీనిపై న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు చెప్పారు. పరిశీలన చేసిన న్యాయస్థానం గుడిసెలు చేసుకున్న వారికి ఇంటి పట్టాలను మంజూరు చేయాలని అధికారులకు సూచించిందని తెలిపారు. అయితే ఇంటి పట్టాల కోసం కోర్టుకు ఆశ్రయించిన వారు దరఖాస్తు చేసుకున్న చిరునామాలో లేరని తేల్చి, 7 రోజుల్లో వారి చిరునామాలతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు బిల్లు, సెల్ నెంబరుతో కార్యాలయంలో సమర్పించాలని పత్రికా ముఖంగా మండల తహసీల్దార్ పేర్కొన్నారని తెలిపారు. కోరారు. దీంతో సోమవారం ఇంటి స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించి, లబ్దిదారులందరూ వారికి చిరునామాకు సంబంధించిన ఆధార్ కార్డుతో పాటు రేషన్ కార్డు ఇతర పత్రాలను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో దాదాపు 15 సంవత్సరాల నుంచి ప్రభుత్వాలు సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాన్ని కేటాయించలేకపోయిందని తెలిపారు. పట్టణంలో దాదాపు 18 వేల మంది వరకు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో నివాసం ఉంటున్నారని, ఇందులో కొంత మంది తమను ఆశ్రయించినట్లు తెలిపారు. అధికారులు ఇంటి పట్టాలు ఇవ్వకపోవడంతో న్యాయం కోసం ఎవరి వద్దకు వెళ్లాలో తెలియక న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. పరిశీలన చేసిన న్యాయస్థానం నాలుగు నెలల లోపు పేదలందరికీ ఇంటి స్థలాలను కేటాయించాలని అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలను మంజూరు చేయాలన్నారు. దీంతో పాటు పేదలు గుడిసెలు వేసుకున్న ప్రాంతంలో కనీస మౌలిక సదుపాయాలైన విద్యుత్, వీధి దీపాలు, నీటి సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక్కడ గుడిసెలు వేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు జ్యోతమ్మ సరస్వతి, నాజీయా, షహీన్ తాజ్, రాయుడు, సునీత, చంద్రమ్మ, అంజలి, శశికళ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో పారిశ్రామిక వాడ...



## -నామమాత్రపు పరిశీలనలకే పరిమితమైన కాలుష్య నియంత్రణ శాఖ అధికారులు

## -విషవాయువులతో పంట కాలుష్యం

## -రోగాల బారిన ప్రజలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అభివృద్ధి పేరుతో బంగారాన్ని పండించే పంట పొలాలను భూసేకరణ పేరుతో రైతుల నుంచి లాక్కోని బడా పారిశ్రామిక వేత్తలకు రాజకీయ అండదండలు ఉన్న వారికి అప్పగిస్తున్నారు. ఉపాధి లేక భూమినే నమ్ముకొన్న రైతులు వలసలు వెళ్ళాల్సిన దుస్థితి హిందూపురం రూరల్ మండలం తునుకుంట, గోళ్ళాపురం పారిశ్రామిక వాడలో నెలకొంది. అభివృద్ధి కోసం భూమి ఇచ్చిన రైతుల దుస్థితి వర్ణనాతీతం. పారిశ్రామిక వాడలో ఉన్న రసాయనాల పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను పారిశ్రామిక వాడలోనే గుంతలు తీసి పడేస్తున్నారు. ఈ వ్యర్థాలు భూమిలో కలిసిపోయి జల కాలుష్యం అవుతోంది. ఆ పరిశ్రమలు చిమ్మే విషవాయువుతో గాలి కూడా కాలుష్యం అవుతోంది. ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు విష వాయువు పీల్చి రోగాల బారిన పడుతున్నారు.

హిందూపురం తూమకుంట, గోళ్ళాపురం పారిశ్రామిక వాడతోపాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలు కాలుష్యపు కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలు కాలుష్యం దెబ్బతో అల్లాడిపోతున్నారు. పంటలు సైతం తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఇక్కడి పరిశ్రమల నుంచి వచ్చే పొగలు మేఘాలను తలపిస్తాయి. ఈ ప్రాంతంలో వాహనాలు నడిపేందుకు కూడా ఇబ్బందికరంగా ఉంటుంది. పారిశ్రామిక వాడ సమీపంలో నివసించే గ్రామాల ప్రజలు శ్వాసకోశ, చర్మవ్యాధులతో అల్లాడిపోతున్నారు. ఇక రసాయన పరిశ్రమలు వ్యర్థాలను భూముల్లోకి యథేచ్ఛగా వదిలేస్తున్నారు. దీంతో భూగర్భజలాలు సైతం కలుషితమవుతున్నాయి. ఈ ప్రాంత ప్రజలకు పారిశ్రామిక వాడ శాపంగా మారింది. ఇది ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ ప్రాంతంలో పంటల దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది. కేవలం రైతులు మొక్కజొన్న పంటలను మాత్రమే సాగు చేస్తున్నారు. ఇందులో సైతం దిగుబడి తక్కువగా వస్తోంది. ఈ ప్రాంతానికి అతిపెద్ద ఆధారంగా నిలిచి పట్టుపరిశ్రమ కాలుష్యం దెబ్బతో చతికిల పడింది. ప్రమాదక వ్యర్థ పదార్థాలను బయటకు వదులుతుండటంతో గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 50 సంవత్సరాలు దాటిన వారికి కంటిచూపు మందగిస్తోంది. పరిశ్రమల కారణంగా గ్రామాల్లో వ్యవసాయం, పాడిపరిశ్రమ దెబ్బతింది. స్థానికులకు ఇటు పరిశ్రమల్లో ఉపాధి లభించక అటు ఉన్న భూముల్లో పంటలు పండకపో వడం తదితర కారణాలతో నిరాశ్రయలు అవుతున్నారు. ముఖ్యంగా



కెమికల్ పరిశ్రమలు, స్టీల్ పరిశ్రమలు వెదజల్లే పొగ, దుర్వాసనకు పారిశ్రామిక వాడ పరిధిలోని గోళ్ళాపురం, దేవరపల్లి, తదితర గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. దీంతో పాటు రసాయన పరిశ్రమలను నుంచి వచ్చే వ్యర్థాలను బయటకు తరలించ కుండా పారిశ్రామిక వాడలోనే గుంతలు తీసి అందులో పడేస్తున్నారు. దీంతో పాటు రైల్వే ట్రాక్ పక్కన సైతం వేస్తున్నారు. ఈ వ్యర్థాల వేడి వల్ల భూమి కంపించి రైల్వే ట్రాక్ ఏ క్షణం లో నైనా ట్రాక్ పక్కకు వాలే అవకాశాలు ఉన్నాయి. ఇదే జరిగితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశాలు లేక పోలేదు. వీటితో పాటు వ్యర్థాల వల్ల ఇక్కడ ఉన్న చెట్లు ఎండి పోవడంతో పాటు భరించలేని దుర్వాసన ఉంది.

**భూమిపైనే రసాయన వ్యర్థాలు**

తూమకుంట, గోళ్ళాపురం పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన ఉక్కు రసాయన పరిశ్రమల నుంచి వెలువడే విషవాయువు పీల్చే ప్రజలకు మరో బహుమానంగా పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాలను చుట్టు పక్కల పారేయడం వల్ల భూమి సైతం కాలుష్యం అవుతోంది. పారిశ్రామిక వాడలో 8 రసాయన, 22 వరకు స్టీల్ పరిశ్రమలున్నాయి. వీటి నుంచి వచ్చే వ్యర్థాలను భూమి లోపల సుమారు 60 అడుగుల లోపలకు వేసి పూడ్చాలి. అయితే ప్రజాప్రతినిధులే ఏజెంట్లుగా మారి పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థాన్ని ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు చేసి జన నివాసం లేని ప్రాంతాల్లో వేస్తున్నారు. ఆ చుట్టుపక్కల ఒక పిచ్చిమొక్క కుడా మొలవదు. ఆ వాసనను ఎవరూ కూడా భరించలేరు. ఇది చాలదన్నట్లు రసాయన పరిశ్రమల నిర్వాహకులు వారి పరిశ్రమల నుంచి వెలవడే రసాయన వ్యర్థాలను చిన్న కాలువలు చేసి బయటకు వదలడంతో ఆ కాలువల ద్వారా రసాయన నీరు మురుగు నీటిలో కలిసి పోయి గ్రామంలో సైతం తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నా ఎవరూ పట్టించికోవడం లేదు. ఈ నీరు భూమిలో ఇంకి బోరు బావుల నుంచి వచ్చే నీరు కలుషితంగా మారుతోంది. ఈ నీరు తాగి గతంలో మేకలు, గొర్రెలు కూడా మృత్యువాత పడ్డాయి. అయినప్పటికి కాలుష్య నియంత్రణ, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు మొద్దు నిద్ర వీడడం లేదు. రసాయన, స్టీల్ పరిశ్రమల యాజమాన్యాలు కాలుష్య నియంత్రణ మండలి సూచనల మేరకు పరిశ్రమల నుంచి వెలువడే రసాయన వ్యర్థాలను తమ పరిశ్రమ ప్రాంగణంలో నిలువ చేసి శుద్ధి చేయాలి. ఘన వ్యర్థాలను నిలువ చేసి జనసంచారం లేని, నివాసలకు దూరంగా సుమారు 50 అడుగుల లోతు వ్యర్థాలను వేసి దానిపై మట్టి వేసి పూడ్చాల్సి ఉంది. లేని పక్షంలో ఈ వ్యర్థాలను కాలుష్య నియంత్రణ నిబంధనల ప్రకారం రీ సైక్లింగ్ చేయడానికి విశాఖపట్నం లేదా నాయుడుపేట పంపించాలి. అందుకు అత్యధికంగా ఖర్చువుతుంది. దీంతో యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తున్నారు. దీంతో పాటు కాలుష్య మండలి నిబందలు పాటించాలి. అయితే వీటినిపాటించడం వల్ల అధిక ఖర్చులు వస్తాయని భావించి పరిశ్రమ నిర్వాహకులు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకులకు వ్యర్థాలను తరలించే కాంట్రాక్టు వచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు **వ్యక్తమవుతున్నాయి. శాంపిల్ సేకరించి,**

**కమిటీ వేస్తామని చేతులు దులుపుకున్న కాలుష్య నియంత్రణ మండలి**

హిందూపురం రూరల్ మండలం తూముకుంట గోళ్లాపురం పారిశ్రామిక వాడలో ఉన్న రసాయన పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను గుంతలు తీసి అందులో వేస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించి ఇక్కడ పర్యటించిన కాలుష్య నియంత్రణ శాఖ అధికారుల బృందం పారిశ్రామిక వాడకు వచ్చి వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదని పరిశ్రమ నిర్వాహకులను ఆదేశించారు. దీంతో పాటు పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను భూమిపై పడేసిన ప్రాంతాన్ని పరిశీలన చేసి, వ్యర్థాలను ప్రయోగశాలకు పంపడానికి సేకరించారు. ఆ సమయంలో ఈఈ ముని ప్రసాద్ ఇకపై ఎవరైనా వారి వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తే, ఆ వ్యర్థాలను సేకరించి ప్రత్యేక ల్యాబ్ కు పంపించి, నివేదిక వచ్చిన వెంటనే, ఫింగర్ ప్రింట్ అనాలసిస్ ద్వారా పీహెచ్, టీడీఎస్ తదితర సాంకేతిక ఆధారాల ప్రకారం ఏ పరిశ్రమల్లో ఎలాంటి రా మెటీరియల్ వాడుతున్నారో గుర్తించి, ఆ వ్యర్థాలు ఏ పరిశ్రమలో నుంచి వచ్చినాయని నిర్ధారిస్తామని, నిర్ధారణ అనంతరం ఆ పరిశ్రమలకు 15 రోజులలో వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీస్ ఇచ్చి, సరైన సమాధానం ఇవ్వని పక్షంలో ఆ పరిశ్రమల అనుమతులను రద్దు చేయాలని కోరుతూ ఉన్నతాధికారులతో పాటు మెంబర్ సెక్రటరీ, చైర్మన్ కు సైతం సిఫార్సు చేస్తామని వివరించారు. దీంతో దీనిపై అధికారులు, గ్రామ ప్రజలతో పాటు ప్రజా సంఘాల వారితో కలిపి ప్రత్యేక కమిటీని వేస్తామని చెప్పి వెళ్లి పోయారు. నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎవరిపై ఏలాంటి చర్యలు చేపట్ట కుండా మామూళుతీసుకుని చేతులు దులుపుకున్నట్లు ఆరోపణలు **వ్యక్తమవుతున్నాయి.**

**అధికారుల బృందం పర్యటించినా చర్యలు శున్యం - రవికుమార్ అధ్యక్షులు తూమకుంట పారిశ్రామిక వాడ**

తూమకుంట, గోళ్ళాపురం పారిశ్రామిక వాడలో ఉన్న పరిశ్రమల వల్ల పర్యావరణం దెబ్బ తిని కాలుష్యం ఏర్పడింది. దీంతో పారిశ్రామిక వాడ చుట్టు పక్కల గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నాయి. రసాయన పరిశ్రమ నిర్వాహకులు వారి పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను ట్యాంకర్ లను ఏర్పాటు చేసి పారిశ్రామిక వాడలో భూమిలో గుంతలు తీసి వదలుతున్నారు. ఈ విషయంపై కాలుష్య నియంత్రణ శాఖ అధి జారులకు ఫిర్యాదు చేశాము, అధికారులు వచ్చి పరిశీలన చేసి వెళ్లారు. అయితే ఇంత వరకు చర్యలు మాత్రం తీసుకోలేదు. పారిశ్రామిక వాడలో ఉన్న రసాయన, ఉక్కు పరిశ్రమలు విషాన్ని చిమ్ముతున్నా అధికారులు పట్టించుకో వడం లేదు. ఈ పరిశ్రమలు చిమ్మే విషవాయువు లకు చుట్టు పక్కన ఉన్న గ్రామాల ప్రజలు వింత వ్యాధులు బారిన పడుతున్నారు. పరిశ్రమల స్థాపన సమయంలో ప్రజాభిప్రాయ సేకరణ సమయంలో అధికారులకు విన్నవించినప్పటికీ చర్యలు చేపట్టక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తుమకుంట పారిశ్రామిక వాడ మరో తుత్తుకుడి కాక ముందే చర్యలు తీసుకోవాలన్నారు, లేని పక్షంలో బాధితులకు అండగా నిలిచి పోరాటం చేస్తామన్నారు.

## బ్రహ్మంగారి మఠం కవి సమ్మేళనానికి హాజరుకానున్న పసుపులేటి శంకర్

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలోని శ్రీ అచలానంద ఆశ్రమములో 08/06/2025 న జరుగనున్న కవిసమ్మేళనానికి సనాతన ధర్మసారధి బిరుదాంకితులు,ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు, రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ ను గౌరవ అతిథిగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు కేసిరాజు గజల్ శ్రీనివాస్ మరియు కడప జిల్లా సంచాలకులు బొల్లు రామమోహన్ సంయుక్తంగా ఆహ్వానించారు. గుంటూరులో 2026 జనవరి నెలలో శ్రీ సత్యసాయి స్పిరిట్యుట్ సిటీ మైదానములో జరిగే 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు స్ఫూర్తి దాయకంగా బ్రహ్మంగారి మఠంలో ఉపోదఘాత కవి సమ్మేళనం 500 కవులతో నిర్వహించ నున్నామన్నారు. తెలుగు భాషభివృద్ధికి, తెలుగు సాహిత్యభివృద్ధికి శంకర్ చేస్తున్న కృషిని గుర్తించి గౌరవ అతిధులుగా ఆహ్వానిస్తున్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు.ప్రపంచ తెలుగు మహాసభల ఊపొదఘాత కవిసమ్మేళనానికి తనను గౌరవ అతిధిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందని డాక్టర్ శంకర్ తెలిపారు.

## డీలర్ వద్దే రేషన్ బియ్యం పంపిణీ... గత ప్రభుత్వ విధానానికి స్వస్తి

### రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నర్సయ్య, మామిళ్ల ఈశ్వరయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:



జగన్ రెడ్డి గత ప్రభుత్వ హయాంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి రేషన్ బియ్యం పంపిణీ చేసేవారని, ఈ విధానం కార్మికులకు కర్షకులకు రైతు కూలీలకు సకాలంలో వేసిన బియ్యం అందక ఇబ్బందులు పడే వారిని, గత ప్రభుత్వ విధానానికి స్వస్తి చెబుతూ టిడిపి ప్రభుత్వం డీలర్ల వద్దనే రేషన్ బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించడం హర్షినియమని రాష్ట్రమజీ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఈరోజు ఒంటిమిట్ట డీలర్ వద్ద పేదలకు రేషన్ బియ్యం అందించే పాత పద్ధతి అమ్మలు సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకుడు మామిళ్ల ఈశ్వరయ్య తో కలిసి ఒంటిమిట్ట గ్రామంలో ఆయన రేషన్ బియ్యాన్ని పంపిణీ చేశారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వం అధికంగా ఖర్చయ్యే వాహనం ద్వారా రేషన్ పంపిణీ విధానం వలన పని పాట చేసుకునే వారికి సకాలంలో రేషన్ బియ్యం అందక చాలా ఇబ్బందులు పడ్డారని ఈ విధానం వలన అన్ని వర్గాల వారికి లాభం లేదని టిడిపి ప్రభుత్వం పాత రేషన్ పద్ధతి విధానాన్ని అమలులోకి తెచ్చిందని ఖాళీ సమయంలో రేషన్ తీసుకునేలా టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన విధానం వలన గ్రామాల్లో ప్రజల నుండి హర్ష వ్యక్తమవుతుందని అన్నారు. ప్రస్తుత రేషన్ బియ్యం పథకాన్ని పారదర్శకంగా సివిల్ సప్లై శాఖ పకడ్బందిగా అమలు చేస్తోందని ఈ విధానంలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలి వెళ్లే ఎలాంటి అవకాశాలు లేవని, టిడిపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డీలర్లు అందరూ కూడా తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

## పాఠశాలలు ప్రారంభించక ముందే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి.

ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం



జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలలో పాఠశాల ప్రారంభించక ముందే విద్యార్థులకు యాజ మాన్యాలు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సోమవారం కడప కలెక్టరేట్ గ్రీవెన్స్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతికి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలలుగా వేసవి సెలవులుగా ప్రకటించడం జరిగింది. అయితే మళ్లీ జూన్ 12వ తేదీన పాఠశాలల ప్రారంభం జరుగుతున్నాయి. కాగా ఈ రెండు నెలల పాటు విద్యాసంస్థలలో ఉన్నటువంటి తరగతి గదిలలో దుమ్ము, ధూళి మరియు చీడపురుగులు, వర్షానికి విషపురుగులు వంటి ఏర్పడి ఉంటాయి అలాగే గదులలో బెంచీలల్లో మట్టి, బూజులు పట్టడం వంటివి పట్టడం జరుగుతాయి. విద్యా సంస్థలలో సరి అయినటువంటి సదుపాయాలు లేక గతంలోనే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు ఇప్పటికైనా విద్యార్థులకు సరిపడ తరగతి గదులు,ఉన్నత విద్యను, పాఠ్యపుస్తకాలను,క్రమశిక్షణ, ప్లేగ్రౌండ్, వాష్రూమ్స్, వంటివి జాగ్రత్తగా తీసుకుని విద్యార్థులు అందరూ కూడా అనారోగ్యానికి గురి కాకుండా జాగ్రత్తలు వహించాలని వారు అన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు కల్పించ లేని సమయంలో ఉద్యమించడానికి సిద్ధమవుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు ఉదయ్, అఖిలేష్ పాల్గొన్నారు.

## నంది అవార్డు అందుకున్న కోలా ప్రకాశం

ప్రజాభూమి, పులివెందుల



కోలా ప్రసాద్ దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు కోలా ప్రసాద్.ఆయన చేసిన సోషల్ సర్వీస్ కార్యక్రమాల వల్ల హైదరాబాదు లో , ప్రతివ సేవ అవార్డు 2025 (బెస్ట్ సోషల్ వర్కర్ గా) నంది అవార్డు ప్రధానం చేశారు. ఈ అవార్డును కోలాప్రసాద్ తండ్రి కోలా ప్రకాశం సోమవారంఅందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోలా ప్రసాద్ చేస్తున్న మంచి కార్యక్రమాలు నాకు ఎంతగానో సంతోషాన్ని ఇచ్చాయన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసి ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. కోలాప్రసాద్ చేసే సేవ కార్యక్రమాలలో నా వంతు సహాయ సహకారాలు ఎప్పటికీ ఉంటాయన్నారు. ఈ నంది అవార్డు కోలా ప్రసాద్ అందుకోవడం పట్ల బంధువులు, స్నేహితులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు అశోక్, గంగయ్య, మనోహర్ ,డీజే మణి, మాణిక్యరావు, పాల్గొన్నారు.

## వెన్నుపోటు,మోసాలకు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

### వెన్నుపోటు పోస్టర్లను ఆవిష్కరించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి పులివెందుల(సింహాద్రిపురం)



వెన్నుపోటు,మోసాలకు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబుఅని, ఎన్నికల హామీలను నెరవేర్చక పోగా, ఉన్న పథకాలకు తూట్లు పొడుస్తున్నారని, ఈనెల జూన్ 4వ తారీఖు నిర్వహించబోవు వెన్ను పోటు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు వి.రామ్మోహన్ రెడ్డి , బి ఎన్ బ్రహ్మానందరెడ్డి, సి.కిషోర్ రెడ్డి , మనోహర్ రెడ్డి లు సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సోమవారం వారు సింహాద్రిపురం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో , జయ చంద్ర రెడ్డి, శివా రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, ఏ భాస్కర్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, అలాగే ముస్లిం మైనారిటీ నాయకులు ఎం ఏ బషీర్, హాజవలి, బిలాల్, గౌస్ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు.

# రండి కదలి రండి - వెన్నుపోటు దినం ను విజయవంతం చేద్దాం

## వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి నివాస ప్రాంగణంలో సోమవారం పులివెందుల మున్సిపాలిటీ వైసిపి నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి,గజ్జల ఆదినారాయణ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, సుంకుర రవికుమార్, విజయ్ కుమార్ ప్రేమ్ చంద్ రెడ్డి, నవీన్,అరుణ్,ఈశ్వరయ్య, బాబు, సలీం , ప్రదీప్ రెడ్డి,ల లతో కలిసి జూన్ 4వ తారీఖు నిర్వహించబోయే వెన్నుపోటు దినం పోస్టర్లను పులివెందుల మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ నాలుగో తేదీ పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు నిర్వహించబోవు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి ఒక్క వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కారణం గా ప్రజలను మోసం చేసి సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా తుంగలో తొక్కిన కారణంగా వెన్నుపోటు దినంగా నిరసిస్తూ, జూన్ నాలుగవ తేదీన జరగబోవు కార్య క్రమానికి ప్రజలు నాయకు లు, కార్యకర్తలు ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న ,లక్ష్మీ భార్గవి, కాంతమ్మ, అరకట వేముల సుజాత, షాహిదా, సోపాల వీర, నగిరిగుట్ట నాగరాజు, కనక, ఆంజనే యులు, రాజేష్, శ్రీరాములు, రాఘవేంద్రారెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితర వైసీపీనాయకులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళి

### వెన్నుపోటు దినోత్సవం పోస్టర్ విడుదల

ప్రజా భూమి ఒంటిమిట్ట:



మండల కేంద్రమైన ఒంటిమిట్టలో స్థానిక చెరువు కట్ట పై దుర్గమ్మ గుడి వద్ద ఉన్న దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి స్థానిక వైసీపీ నాయకులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి, వైసిపి కార్యకర్తలు వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వెన్నుపోటు దినోత్సవ పోస్టర్ను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, టి శివారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, రవి రెడ్డి, శివ నారాయణ, తుమ్మలపెంట శీను, జాకీర్ హుస్సేన్, భాస్కర్ రెడ్డి,భాష, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఉంచాలి

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



కేంద్ర ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఇస్తున్న సందర్భం లో రేషన్ షాపుల్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక బీజేపీ నాయకులతో కలసి తహసీల్దార్ హరినాధ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ 2020లో కరోనా కారణంగా ఏ ఒక్కరూ పస్తులు ఉండకూడదనే ఉద్దేశం తో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఉచితంగా ప్రతిఒక్కరికి ఐదు కేజిల చొప్పున ఉచితంగా బియ్యాన్ని అందిస్తున్నారని చెప్పారు. అందుకు కృతజ్ఞత గా రేషన్ షాపుల్లో మోడీ చిత్రపటం ఉండేలా చూడాలని తహసీల్దార్ ని కోరినట్లు వారు చెప్పారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె. రామచంద్ర రెడ్డి, రంగారెడ్డి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు, మునగల చంద్ర, ఎర్రబోయిన రవి యాదవ్, దొంతు సంతోష్, సురేష్, మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు" వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాభూమి పులివెందుల

లింగాల మండల కేంద్రంలో సోమవారం వెన్నుపోటు దినం పాస్టర్ ను వైఎస్సార్ సీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి మండల కన్వీనర్ బాబు రెడ్డి మాట్లాడుతూ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జూన్ 4 వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ నిర్వహించాలని నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి వెన్నుపోటు పొడిచిందని ఇందుకు నిరసనగా ర్యాలీలో నిరసనలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి రైతు విభాగ కన్వీనర్ సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్లికార్జునెడ్డి మల్లేశ్వర రెడ్డి కృష్ణారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మైదుకూరు మండల సమితి ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి

### తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన భారత కమ్యూనిస్టు పార్టీ సి పి ఐ

ప్రజాభూమి:మైదుకూరు



మైదుకూరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సిపిఐ నాయకులు పేదలకు పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు ఇంటి స్థలం, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ఇంటి స్థలం, భూమిలేని పేద వ్యవసాయదారులకు 1 హెక్టారు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎన్నికల హామీగా అమలు చేస్తామన్న సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని మైదుకూరు మండల తాసిల్దార్ రాజా సింహ నరేంద్ర కి సిపిఐ మరియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఒకటిన్నర సెంటు, పట్టణ ప్రాంతాలలో ఒక సెంటు ఇంటి స్థలాలు ఇవ్వగా నాటి ప్రతిపక్ష నాయకుడు, నేటి ముఖ్యమంత్రి మేం అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇస్తామని, గత ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలు ఏమాత్రం నివాస యోగ్యంగా లేవని చెప్పిన చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కావస్తున్న పేద ప్రజల ఇంటి స్థలాల విషయంలో ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవని ఇప్పటికైనా ఇంటి స్థలం ఇవ్వాలని అప్లై చేసుకున్న పట్టణ, గ్రామీణ పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేద వ్యవసాయదారులకు ఒక హెక్టారు ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలను, ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం( ఏఐకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఆకుల వెంకట శివరాం, సిపిఐ మైదుకూరు మండల నాయకులు ఎస్. షావలి, బి. పీరయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు పి. చేతన్, ప్రజా సంఘాల నాయకులు కె. రమణయ్య, విజయరావు, కె. రవి, చంద్ర, వి. రవి, పేదలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఏఎస్ఐ మోహన్ రావు రిటైర్మెంట్ సందర్భంగా ఘన సన్మానం

### - పోలీసు శాఖా సిబ్బంది హర్షాతిరేకం
### -టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట:






కడప జిల్లాఒంటిమిట్ట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న అధికారి వి మోహన్ రావు (ఏఎస్ఐ1747) రిటైర్మెంట్ సందర్భంగా ఆదివారం నాడు కడపలోని ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం భార్యాభర్తలకు ఎంతో ఘనంగా నిర్వహించారు.35 ఏళ్ల సుదీర్ఘ సేవాకాలానంతరం విధులకు వీడ్కోలు పలుకుతున్న ఏఎస్ఐ వి మోహన్ రావు గారిని పోలీసు శాఖ అధికారి సిబ్బంది, నాయకులు, స్నేహితులు, కుటుంబసభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్టేట్ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య మాట్లాడుతూ ఏఎస్ఐ మోహన్ రావు విధుల పట్ల చూపిన అంకిత భావం,నిష్ట, దేవునిపై భక్తి, క్రమశిక్షణ పోలీసు శాఖకు ఆదర్శంగా నిలిచింది.ఆయన సేవలను మనం ఎప్పటికీ మరవలేము," అని అన్నారు. ఆయన సేవా విరమణ తర్వాత కూడా సమాజానికి సేవలందించాలన్న మనోభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు సహచరులు హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు, పిసి నాగరాజు, స్టేషన్ సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ, ఆయనతో కలిసి పనిచేసిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రిటైర్ అవుతున్న ఏఎస్ఐ మోహన్ గారు తన ప్రసంగంలో పోలీస్ శాఖ ఇచ్చిన అవకాశాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, "సమాజ శాంతి భద్రతల కోసం పని చేయడం నా జీవిత భాగ్యంగా భావిస్తున్నాను. నేను చేసిన సేవలకు నేడు అందరూ ఇచ్చిన గౌరవం నన్ను మరింత కరుణా భావంతో నింపింది," అని పేర్కొన్నారు.సన్మానం సందర్భంగా ఆయనకు కొత్త మాధవరం మాజీ సర్పంచ్ భోగా శంకరయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, పామూరి సుబ్రహ్మణ్యం, సీనియర్ జర్నలిస్టులు గుండ్రాతి మహేశ్వరయ్య, షేక్ ముస్తఫా, ప్రముఖ మైనార్టీ నాయకుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, స్టేషన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని రిటైర్మెంట్ ఫంక్షన్ వేడుకను ఘనంగా నిర్వహించారు అనంతరం ఏఎస్ఐ మోహన్ రావు ఇచ్చిన విందులో పాల్గొని అభినందనలు తెలిపారు.

ప్రజాభూమి



# పదవ తరగతి. టాపర్స్ అభినందన సభ

## ఆర్యవైశ్య అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్( అవోపా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి లో 570 పైగా మార్కులు సాధించిన 30 మంది ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అభినందించడం జరిగింది. విద్యార్థులకు స్టడీ చైర్, ప్లాంక్ మరియు మెడల్ తో అభినందించడం, తల్లిదండ్రులకు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ అభినందన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రెసిడెంట్ చీదెళ్ళ. లక్ష్మణరావు మాట్లాడుతూ టాపర్స్ గా ఉన్న మీరు జీవితంలో కూడా టాపర్ గా ఉండిసమాజానికిఉపయోగపడే లా ,తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలని తెలియజేశారు. గాంధీ జయంతి సందర్భంగా మూడు మండలాల పరిధిలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం, ఎస్ఎస్సి లోమంచి మార్కులు వచ్చినటువం.టి వారిని అభినందించడం వంటి విద్యా కార్యక్రమాలు చేస్తుందని, అన్నదానం, దుప్పట్ల పంపిణీ సేవా కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. సెక్రటరీ గుడిపాటి వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ చదువు అన్ని రంగాల్లో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు సూరే వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిన మన గొండ వెంకట సుబ్బారావు, స్టేట్ మెంబర్ దేవి శెట్టి రామ్ శేఖర్, వాసవి స్కూల్ కరస్పాండెంట్ కందెపు రంగయ్య మరియు ఈసీ సభ్యులు రామకృష్ణ, రామ సుబ్బారావు, రామారావు, కృష్ణ, చలమయ్య, శ్రీనివాసులు, పూర్ణచంద్రరావు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసిరి.ఈ కార్యక్రమానికి భోజన సదుపాయం నాదెళ్ల సుబ్రహ్మణ్యం చారిటబుల్స్ ట్రస్ట్ చైర్మన్ నాదెళ్ల చంద్రమౌళి ఏర్పాటు చేయడమైనది.

# సొంత గూటికి చేరిన ఇండిపెండెంట్ అభ్యర్థి పొట్టి వెంకట సుబ్బారావు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం గతంలో బీజేపీ లో కిసాన్ మోర్చాలో కీలక పాత్ర పోషించిన పొట్టి వెంకట సుబ్బారావు ఇండిపెండెంట్ గా పోటీ చేసి ఓడిపోయారు.ఏదో చేద్దాం అనుకుంటే ఏదో అయ్యేసరికి తిరిగి బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి ఆధ్వర్యంలో బీజేపీ సొంతగూటికి చేరారు. సోమావారం స్థానిక వివేకానంద విద్యాపీఠం నందు కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలో పొట్టి వెంకట సుబ్బారావు బీజేపీ లో చేరారు.అనివార్య కారణాల వల్ల ఇండిపెండెంట్ గా విరమించుకొని బీజేపీ లో చేరానని పొట్టి సుబ్బారావు తెలిపారు. ఇక ఏ పార్టీలో చేరేది లేదని జీవితాంతం బీజేపీ తోనే నా ప్రయాణం అని తేల్చి చెప్పారు.నా వంతు బాధ్యతలను నిర్వర్తిస్తాని అన్నారు.ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బొంతల కృష్ణ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ శాసనాల సరోజిని, కన్వీనర్ కృష్ణారావు జిల్లా సెక్రటరీ చెన్నయ్య టౌన్ అధ్యక్షుడు పాదర్తి ఆంజనేయులు పాల్గొన్నారు

# కిసాన్ మోర్చా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చినకుమారస్వాబొంతల కృష్ణ.

ప్రజాభూమి మార్కాపురం.



మార్కాపురం ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం పట్టణంలోని వివేకానంద విద్యాపీఠం పాఠశాల నందు ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో సోమవారం న అట్టహాసంగా జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి,కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నా రెడ్డి సురేష్ రెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ కిసాన్ మోర్చా అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు..రైతుల కోసం ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు.. భారతదేశానికి వెన్నెముకగా నిలిచిన రైతుల కోసం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలపాలన్నారు.. రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి మాట్లాడుతూ కిసాన్ మోర్చాను గ్రామస్థాయిలలో కూడా కమిటీలను నియమించాలని తెలిపారు..తద్వారా కిసాన్ మోర్చా బలోపేతమవుతుందని ఆ దిశగా ప్రయాణించాలని తెలిపారు..కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి సన్నారెడ్డి రైతుల సంక్షేమం కోసం పథకాలలో సబ్సిడీలను ఇస్తూ రైతే రాజు అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు..భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సిగ్గంశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ కిసాన్ మోర్చా ద్వారా రైతుల సమస్యలపై వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని,పివి కృష్ణారావు,మద్దెలలక్ష్మి,చిన్నయ్య,జీవి రెడ్డి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రతిభ కనబరిచిన శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు

ప్రజాభూమి పోరుమామిళ్ల :





నేడు విడుదలైన జేఈఈ అడ్వాన్సుడ్ 2025 ఫలితాలలో పోరుమామిళ్ల శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు సుమన్ కుమార్ రెడ్డి 112 (256025006) ఆల్ ఇండియా ఇంజనీర్ విభాగంలో మరియు %ా%. శశి కుమార్ 1122 (256025033) ఆల్ ఇండియా ర్యాంకులతో సత్తా చాటడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ పాండురంగారెడ్డి గారు అభినందిస్తూ మా కళాశాల విద్యార్థులు అన్ని రకాల పోటీ పరీక్షల్లో ప్రతిభ చూపిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు.

# డాక్టర్ పి చిరంజీవిని కుమారి మృతి , విద్యా సాహిత్య లోకానికి తీరని లోటు

## సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



విద్యా సాహిత్య రంగాల్లో విశిష్ట కృషి చేసిన ఐడియల్ కళాశాలల అధినేత డాక్టర్ పి చిరంజీవిని కుమారి మృతి సాహిత్య లోకానికి కాకినాడ పట్టణానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలి విద్య సాహిత్య రాజకీయ రంగాలలో సుదీర్ఘకాలం అలుపెరగని యోధురాలు డాక్టర్ పి చిరంజీవిని కుమారి అని ఆయన అన్నారు. రాజమండ్రి నగర అభివృద్ధిలో ఆమె సలహాలు కీలకపాత్ర పోషించిందని ఆయన తెలిపారు కాకినాడలో ఆమె కళాశాల ద్వారా చాలామంది ఉన్నత స్థానానికి వెళ్లారని ఆయన అన్నారు.ఆమె జీవితాంతం వరకు ఆదర్శంగా నిలిచారని సమాజ సేవకు అంకితమయ్యారని వామపక్ష భావజాలంతో మెలిగారని ఆయన అన్నారు మధు ఆమె మృతికి సీపీఐ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తుందని ఆమె కు ఈ సందర్భంగా నివాళులర్పించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 299 అర్జీలు



## ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి,తిరుపతి,

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అను సంధానంతో అర్జీ దారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, సుధా రాణి, రోజ్ మా%శీ%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.వెరసి మొత్తం 299 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఇంటివద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట పంచాయతీలో రేషన్ బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీకి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి కూటమి నాయకులు శాలువాలు కప్పి, గజమాలలతో సత్కరించి, టపాకాయలు కాలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులతో ఆహ్వానించారు. ఎమ్మెల్యే ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరిస్తూ, అభివాదం చేస్తూ ముందుకు సాగారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు వారి ఇంటికి వెళ్లి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి రేషన్ బియ్యం సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిచేసి నేడు ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన అన్నారు. గతంలో మొబైల్ డెలివరీ యూనిట్ ద్వారా సరుకుల పంపిణీ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. కూలీ పనులకు వెళ్లే నిరుపేదలు రేషన్ వాహనం కోసం ఎదురుచూసే కష్టాలు గతంలో ఉండేవి. పనికి వెళ్తే వాహనం వచ్చేది పోయేది, తర్వాత దాని కోసం వెతకాల్సి వచ్చేది. ప్రజల ఇబ్బందులు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకపై రేషన్ సరుకులను నేరుగా రేషన్ స్టోర్ వద్దే అందించాలని నిర్ణయించింది. ఈ విధానంతో కూలీలకు ఎదురుచూపులు, వెతుకులాటలు తప్పుతాయని, ఇక నుండి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ పంపిణీ విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు ఆయా రేషన్ దుకాణాల్లో అందుబాటులో ఉంటాయి. ఈ 15 రోజుల పాటు ప్రజలు తమకు అనుకూలమైన సమయంలో వెళ్లి సరుకులు తీసుకోవచ్చు. కావున లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ విధానం జూన్ 1వ తేదీ నుండి ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు షాపులు తెరిచి ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి రేషన్ సరుకులు ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూపులకు స్వస్తి పలికి ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు తీసుకునే సౌలభ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వ రేషన్ సరుకుల విధానాన్ని ప్రజల వ్యతిరేకిస్తున్నట్లు ఆయన అన్నారు. తమ ఇబ్బందులను గుర్తించి రేషన్ షాపుల వద్దనే పంపిణీ విధానాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారరాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు, తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంటలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు ప్రతినెలా 5వ తేదీలోపు వారి నివాసాల వద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని గౌరవనీయులైన చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని మల్లంగుంట పంచాయతీలో స్వయంగా ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు ఇంటింటికీ వెళ్లి రేషన్ సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, మహిళలు ఇతరులు పాల్గొన్నారు.

# అనంతపురం రైల్వేస్టేషన్ ని తనిఖీ చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి వి.సొమ్మన్నతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం %-% బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపింది. ఈ రైలు సేవ ఆమోదం మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది. ఈ నూతన రైలు సేవను జూన్ 4, 2025 (బుధవారం) నాడు మధ్యాహ్నం 1:30 గంటలకు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి, ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుంది. ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి, వి. సొమ్మన్నకి, అలాగే దక్షిణ మధ్య, దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక, సామాజిక అభివృద్ధికి దోహదపడనుందని ఎంపీ అంబిక తెలిపారు. ఈ మెము రైలు ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కేవలం 50 రూపాయల టికెట్ ధర తో బెంగుళూరుకు చేరుకోవచ్చుఅన్నారు. చిరు ఉద్యోగులకి, ఉద్యోగ అన్వేషణలో వున్న నిరుద్యోగులకు, వ్యాధి గ్రస్తులు మెరుగైన వైద్యం కోసం బెంగుళూరులోని ఆసుపత్రికి వెళ్లి రావటానికి ఈ రైలు ఎంతో సౌకర్యంగా వుంటుందన్నారు.

# వచ్చే రంజాన్ నుంచి రంజాన్ తోఫా: ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం




వచ్చే రంజాన్ నుంచి ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా ఇస్తాం. మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం అశోక్ నగర్ లో 65లక్షలతో మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం 7నెలల క్రితం మసీదుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా మసీదు, షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, జిల్లాలో ముతవల్లులు, మత పెద్దలు తన చేతుల మీదుగానే మసీదుకు భూమి పూజ చేసి ఇప్పుడు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇంత మంది ముతవల్లులు, మత పెద్దల మధ్య ఉండటం అదృష్టంగా భావిస్తున్నాం, తనను ఆహ్వానించినందుకు షకీల్ షఫీకి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ఉన్న 125మసీదుల్లో మౌళిక వసతులు కల్పిస్తాం, ఇందుకు సంబంధించి నిధులు వచ్చేలా చేస్తాం, కబరస్తాన్ కాంపౌండ్ వాల్స్, స్ట్రీట్ లైట్లకు కోటి రూపాయలతో పనులు చేపట్టాం అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి నగరంలో ముస్లిం సోదరులకు ఏ అవసరం ఉన్నా నేను ముందుంటానన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి ఏపీ రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ప్రభుత్వం తరుపున వారికి అన్ని రకాలుగా సహాయ సాకారాలు అందిస్తున్నాం అన్నారు. షకీల్ షఫీ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ దర్గా ముత్తు వల్లి తాజ్ బాబా, ధర్మవరం మైనిద్దీన్ బాబా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ముతువల్లీలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం

## జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్ పాలక ప్రభుత్వంపై ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల:



గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు, రెండు ఎకరాల బంజర భూమి సాధన కొరకు సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, రెండు ఎకరాల బంజర భూమి కేటాయిస్తామని, ఎన్నికల వాగ్దానం నీటి మాటలైనా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ లు రాష్ట్ర ప్రభుత్వం పూర్తయిన అమలు నోచుకోకపోవడం అంతర్యమేమిటి అని వారన్నారు .ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని ప్రతి పేదవాడికి గూడు కోసం మూడు సెంట్లు ఇంటి పట్టా, కుటుంబ పోషణ కోసం రెండు ఎకరాల బంజర భూమి,, కేటాయించి సూపర్ సిక్స్ పథకాలు ప్రతి మహిళ కు నెలకు 1500 చొప్పున ఏడాదికి 18,000 ఇవ్వాలని, ఎంతమంది బిడ్డలు కన్నా ప్రతి ఒక్కరికి 15 వేల రూపాయలు తల్లికి వందనం ఇస్తామని, యువతకు నిరుద్యోగ బృతి 3000 అందించి, రెండు లక్షల మంది కి ఉద్యోగాలు కల్పిస్తామని,, ప్రతి మహిళ రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బ్రష్ ప్రయాణం ఏర్పాటు కల్పిస్తామని, ప్రతి రైతు ముఖంలో చిరునవ్వు కనపడే విధంగా ఏడాదికి 20వేల రూపాయలు అందిస్తామని,, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల కేటాయిస్తామని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని సిపిఐ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తీరుపై మండిపడ్డారు వెంటనే కూటమి ప్రభుత్వం ఈ పథకాలు అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేసి పాలకు ప్రభుత్వం పై ఆగ్రహం చెందారు అలాగే 11 సంవత్సరాలు కాపురం ఉంటున్న తిరుపతిరెడ్డి కాలనీవాసులకు క్రమబద్ధీకరించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, పులివీడు పంచాయతీలోని బొప్పాపురం, చిన్నారి పేట దళితులు సాగులో ఉంటున్న సర్వేనెంబర్ 181 లో సాగు భూమి పట్టాలు పంపిణీ చేయాలని , తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవ, కార్యవర్గ సభ్యులు పి వి రమణ, చెన్నయ్య, పిరయ్య, రేణుకమ్మ, విశ్వాసమా, గురమ్మ, షాహిదా, శ్రీనివాసులు, వెంగయ్య, హసన్ వల్లి, జ్యోతి, శాఖా కార్యదర్శులు బెల్లం భాష, వెంకటేశ్వర్లు, గురమ్మ, ఆదెమ్మ, తిరుపతి రెడ్డి కాలనీ వాసులు, బొప్పాపురం గ్రామస్తులు పాల్గొన్నారు

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677